జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



రంగారెడ్డి | శుక్రవారం 12 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ఏపీలో హస్త కళలకు మరింత ప్రోత్సాహం

**రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

**ఈ నెల 13న అవార్డు గ్రహీతలకు శ్రీకాళహస్తిలో సన్మానం**

**100 మంది హస్త కళాకారులకు టూల్ కిట్ల పంపిణీ**

**ఒక్కో టూల్ కిట్ విలువ రూ.10 వేలు :**

**అమరావతి**

రాష్ట్రంలో హస్త కళలకు మరింత ప్రోత్సాహమందివ్వనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా రెండ్రోజుల కిందట ఢిల్లీలో భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024కు సంవత్సరాలకు సంబంధించి ప్రకటించిన అవార్డుల్లో ఏపీకి చెందిన అయిదుగురు హస్త కళాకారులు అవార్డులు అందుకోవడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఈ అవార్డులు ఏపీకి వరించాయన్నారు. ఈ మేరకు గురువారం ఆమె - మిగతా 3లో

# రాజధాని అమరావతిలో కీలక ప్రాజెక్టులు


**లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**

**మున్సిపాలిటీల్లో తాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. 9,500 కోట్లు**

**26 సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.20,444 కోట్ల పెట్టుబడులకు పచ్చజెండా**

**కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి**






**అమరావతి**

రాజధాని అమరావతిలో కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్‌తో కలిసి సమాచార శాఖ మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 - మిగతా 3లో

## ఏపీలో చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం

# మంచి పరిణామం



**పెట్టుబడులు ఎక్కువగా ఏపీ వైపు వెళ్తున్నాయంటే అభివృద్ధికి సంకేతం**

**వైఎస్సార్‌సీపీ విమర్శలపై బీజేపీ నేతలూ స్పందించాలి**

**ఏపీలో బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ సూచన**

**తెలంగాణాలో ప్రతిపక్ష పార్టీ పాత్ర కూడా పోషించడం లేదు**

**ఢిల్లీ**

ఏపీలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై కూడా మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. గురువారం ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాల భాజపా ఎంపీలకు ప్రధాని అల్పాహార విందు ఇచ్చారు. 15 మంది ఎంపీలతో సుమారు అరగంటపాటు ఆయన మాట్లాడారు. పెట్టుబడులు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళుతున్నాయని.. ఇది చాలా మంచి అభివద్ధి అని మోదీ కితాబిచ్చినట్లు సమాచారం. వైకాపా అధ్యక్షుడు జగన్, ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలకు భాజపా కూడా దీటుగా కౌంటర్ ఇవ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదు. మంచి టీమ్‌ని పెట్టుకుని సమర్థంగా ఎదుర్కోవడానికి సమస్యేంటి? రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరగడానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమవుతున్నారు అని మోదీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## అలా అయితే వంటింటి ఆయుధాలతో సిద్ధంగా ఉండండి

- మహిళలకు మమతా బెనర్జీ పిలుపు
- ఎస్ఐఆర్ పేరుతో పేర్లు తొలగిస్తే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను లాక్కుంటారని హెచ్చరిక
- ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారన్న మమతా బెనర్జీ




మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఎ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.

మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.

అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించబడుతున్న అన్‌క్లెయిమ్డ్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలను సందర్శించండి.




మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి
అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి
అధికారిక వాట్సాప్ నం. 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# తిరుమలలో మరో భారీ స్కాం

**తిరుమల :** కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం.. భక్తిభావానికి, పవిత్రతకు నిలువుటద్దం. కానీ, ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న కుంభకోణాలు శ్రీవారి సన్నిధిలో అపవిత్రతను, అక్రమాలను కళ్లకు కడుతున్నాయి. లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి మరువక ముందే, ఇప్పుడు మరో భారీ మోసం బయటపడటం భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దాతలు, విశిష్ట వ్యక్తులకు బహూకరించే పట్టు శాలువాల కొనుగోలులో పదేళ్లుగా సాగుతున్న అక్రమాలు టీటీడీ పాలనా వ్యవస్థలోని డొల్లతనాన్ని బయటపెట్టాయి. పట్టు పేరుతో పాలిస్టర్ వస్త్రాలను అంటగడుతూ సాగిన ఈ దందా.. తిరుమలలో వేళ్నూనుకున్న అవినీతికి నిదర్శనంగా నిలుస్తోంది. శ్రీవారి దర్శనానికి వచ్చే ప్రముఖులకు, ఆలయానికి విరాళాలు అందించే దాతలకు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి పట్టు శాలువాతో సత్కరించడం తిరుమలలో సంప్రదాయం. ఈ క్రతువులో వాడే శాలువా సాక్షాత్తు శ్రీవారి ఆశీస్సుగా భావిస్తారు. నిబంధనల ప్రకారం, ఈ శాలువాలు స్వచ్ఛమైన మల్బరీ పట్టుతో, నిర్దేశిత బరువు, కొలతలతో ఉండాలి. వాటిపై 'ఓం నమో వేంకటేశాయ' అనే అక్షరాలతో పాటు శంకు, చక్ర నామాలు ఉండాలి. అయితే, ఇటీవల టీటీడీ బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీల్లోగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2015 నుంచి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తున్న నగరికి చెందిన 'వీఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్' అనే సంస్థ, పదేళ్లుగా టీటీడీని, భక్తులను మోసం చేస్తోందని తేలింది. స్వచ్ఛమైన పట్టుకు బదులుగా 100 శాతం పాలిస్టర్ దారంతో తయారైన నాసిరకం శాలువాలను ఆ సంస్థ సరఫరా చేస్తోంది. ఈ కుంభకోణంలో ఆర్థిక అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బయట మార్కెట్లో కేవలం రూ. 350 నుంచి రూ. 400 విలువ చేసే పాలిస్టర్ శాలువాలను, సదరు సంస్థ టీటీడీకి ఏకంగా రూ. 1,389 లకు విక్రయిస్తోంది. అంటే ఒక్కో శాలువాపై దాదాపు రూ. 1000కి పైగా అదనంగా వసూలు చేస్తూ, ఏటా కోట్ల రూపాయల ధనాన్ని కొల్లగొట్టింది. పదేళ్ల కాలంలో లక్షలాది శాలువాలు కొనుగోలు చేసిన టీటీడీ, ఈ మోసం కారణంగా ఎంత భారీ మొత్తంలో నష్టపోయిందో ఊహించవచ్చు. ఇది కేవలం వ్యాపార మోసం కాదు, దేవుడి



సొమ్మును అప్పనంగా దోచుకోవడమే. ఈ కుంభకోణం కేవలం ఒక కాంట్రాక్టర్ చేసిన మోసం మాత్రమే కాదు, టీటీడీ అధికారుల నిర్లక్ష్యానికి, పర్యవేక్షణా లోపానికి అద్దం పడుతోంది. ఒక పట్టు వస్త్రాన్ని చేతితో తాకితే అది పాలిస్టరా లేదా అసలైన పట్టా అనేది సాధారణ నేత కార్మికుడికి కూడా అర్థమవుతుంది. అలాంటిది, పదేళ్లుగా టీటీడీ అధికారులు, సిబ్బంది ఈ వ్యత్యాసాన్ని ఎందుకు గుర్తించలేకపోయారు? గతంలో కాంచీపురంలోని ల్యాబ్‌లో జరిగిన పరీక్షల్లో ఈ శాలువాలు నాణ్యమైనవేనని రిపోర్టులు వచ్చాయి. కానీ, ఇప్పుడు బెంగళూరు, ధర్మవరం సెంట్రల్ సిల్క్ బోర్డ్ ల్యాబ్‌లలో పరీక్షిస్తే అవి పాలిస్టర్ అని తేలింది. దీన్ని బట్టి, గతంలో ల్యాబ్ టెస్టుల సమయంలో నమూనాలను మార్చేశారా? లేక ల్యాబ్ అధికారులతోనే కుమ్మక్కయ్యారా? అనే అనుమానాలు బలపడుతున్నాయి. తిరుమలలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు సాధారణ భక్తుల్లో అభద్రతా భావాన్ని కలిగిస్తున్నాయి. పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యిని వాడారన్న ఆరోపణలు హిందూ సమాజాన్ని కుదిపేసాయి. శ్రీవారి హుండీని లెక్కించే పరకామణిలో సిబ్బందే డబ్బులు చోరీ చేస్తూ పట్టుబడటం భద్రతా వైఫల్యాన్ని ఎత్తిచూపింది. ఇప్పుడు దాతలను గౌరవించే శాలువాల విషయంలోనూ మోసం జరగడం వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన అవినీతిని సూచిస్తోంది. ఈ వరుస ఘటనలు చూస్తుంటే.. తిరుమల పాలనా యంత్రాంగం పవిత్రత కంటే వ్యాపారానికి, అవినీతికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రస్తుత టీటీడీ పాలకమండలి, ఏసీబీ విచారణకు కోరడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే, ఇది కేవలం విచారణకే పరిమితం కాకూడదు. పదేళ్లుగా సాగిన ఈ దందా వెనుక ఉన్న కాంట్రాక్టర్లతో పాటు, వారికి సహకరించిన అధికారులను, సిబ్బందిని గుర్తించి కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. శ్రీవారి ఆలయం కేవలం ఒక ఆదాయ వనరు కాదు, కోట్లాది మంది భావోద్వేగాలకు, విశ్వాసానికి సంబంధించిన కేంద్రం. పరిపాలనలో పారదర్శకత, కొనుగోళ్లలో జవాబుదారీతనం ఉంటేనే తిరుమల పవిత్రత పరిరక్షించబడుతుంది. లేదంటే, ఇలాంటి కుంభకోణాలు పునరావృతమై, కలియుగ దైవం సన్నిధిపై భక్తులకు ఉన్న అచంచల విశ్వాసం సడలే ప్రమాదం ఉంది. తక్షణమే టీటీడీలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 37 మందిలో మార్పు కనిపించడం లేదా

**గుంటూరు :** తెలుగుదేశం పార్టీకి చెందిన 37 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని పార్టీ అధినేత చంద్రబాబుకు నివేదిక అందింది. బ్యాక్ ఎండ్ టీం ఇచ్చిన నివేదిక మేరకు రాష్ట్రంలో 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇప్పటి వరకూ ఏమాత్రం మెరుగుపడలేదని నివేదిక ఇచ్చింది. అయితే ఇది వారికి ఫైనల్ కాల్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్లు తెలిసింది. గత కొన్నాళ్లుగా అందుతున్న నివేదికలను అనుసరించి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరును మెరుగుపర్చుకోవాలని పదే పదే చెబుతున్నారు. ప్రజల్లోనే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెబుతున్నారు. అయినా పెద్దగా ఎమ్మెల్యేలు లెక్కచేయని పరిస్థితి ఉందని ఈ లెక్కలు చెబుతున్నాయి. ప్రతి నెల సాక్షాత్తూ చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పింఛను పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పినప్పటికీ కొందరు ఎమ్మెల్యేలు దూరంగా ఉంటున్నారు. అలాగే సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలను కూడా స్వయంగా ఎమ్మెల్యేలు చేయాలని చెప్పినా లైట్ తీసుకుంటున్నారు. అనేకసార్లు చంద్రబాబు వారికి క్లాస్ లు పీకారు. అయితే గుంపులో గోవిందా అన్నట్లుగా వారు తమను కాదులే అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు కూడా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఎమ్మెల్యేల పనితీరును మెరుగుపర్చుకోకపోవడం పై ఒక వరసగా వన్ టూ వన్ సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలోనే ఒక్కొక్క ఎమ్మెల్యేను పిలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వారితో మాట్లాడేందుకు సిద్ధం చేయాలని పార్టీ నేతలకు ఆదేశించినట్లు తెలిసింది. 37 మంది పనితీరు బాగాలేదంటే చిన్న విషయం కాదు. చిన్న అంకె కూడా కాదు. వారి వల్ల భవిష్యత్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటుపై పడే అవకాశం కూడా ఉందని భావించిన చంద్రబాబు నాయుడు ఇది ఫైనల్ కాల్ అని, అప్పటికీ వారు పనితీరు మార్చుకోకపోతే, వచ్చే ఎన్నికల్లో వారిని తప్పించి మరొకరిని అభ్యర్థిగా ఎంపిక చేయాలని



నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అందుకే చివరి హెచ్చరికలతోనైనా వారు తమ వ్యాపారాలను, ఇతర వ్యవహారాలను పక్కన పెట్టి నియోజకవర్గాల్లోనే ఉండి ప్రజా సేవ చేయాలని చంద్రబాబు గట్టిగా క్లాస్ పీకుతారంటున్నారు. అప్పటికైనా మారతారా? లేదా? అన్నది చూడాలి

**మంత్రులకు క్లాస్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి మంత్రుల పనీతీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు జరిగిన హెచ్ఓడీల సమావేశంలో మంత్రుల పనితీరును ఆయన తప్పుపట్టారు. మరోసారి మంత్రులపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. మంత్రుల పనితీరులో ఎలాంటి మార్పు రాలేదని చంద్రబాబు అన్నారుచాలా మందికి తమ శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడంలేదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తేవడం, వినియోగించడంలో విఫలమయ్యారంటూ అసహనం వ్యక్తం చేశారు. మంత్రులు ఒక్కరోజు ఢిల్లీకి వెళ్లడంలో నష్టం లేదన్న చంద్రబాబుర ఇకనైనా మంత్రులు పనితీరు మార్చుకోవాలని, ఫైళ్ల క్లియరెన్స్ లోనూ వేగంగా స్పందించాలని చంద్రబాబు ఆదేశించా

# సంక్రాంతి తర్వాత జిల్లాల యాత్రలు

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కొత్త ఏడాది నుంచి యాక్టివ్ అయ్యేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఆయన జనవరి నెల సంక్రాంతి తర్వాత జిల్లాల యాత్రలు చేయాలని నిర్ణయించుకున్నారట. ఇక బెంగళూరుకు బైబై చెప్పి 2026 నుంచి ఇక విజయవాడలోని తాడేపల్లి నివాసంలో ఉండేందుకు ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది. సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటన చేపట్టాలని తొలుత ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి రోజుకు రెండు రోజుల పాటు జిల్లాల్లో పర్యటించాలని జగన్ ప్లాన్ చేసుకున్నారని సమాచారం. దీనివల్ల జిల్లా నేతలతో పాటు పార్టీ క్యాడర్ కూడా ఇక యాక్టివ్ అయ్యే అవకాశముందని భావించి తొలుత జిల్లాల టూర్ ను దాదాపు ఆరు నెలల పాటు విడతల వారీగా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. జగన్ జిల్లాల పర్యటనల్లో ప్రజా సమస్యలపై స్పందించడంతో పాటు అక్కడ నియోజకవర్గానికి చెందిన నేతలతో పాటు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కూడా పాల్గొనేలా రోడ్ మ్యాప్ రెడీ



చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా కార్యకర్తల సమాశాన్ని ఒకరోజంతా కొనసాగించాలని నిర్ణయించారని తెలిసింది. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడమే కాకుండా వారితో ఒకరోజు గడిపి తాను ఉన్నానన్న ధైర్యాన్ని నింపాలన్న ప్రయత్నంలో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు మాత్రమే సమయం ఉన్నప్పటికీ ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందున ఈలోపు జిల్లాల పర్యటనలు చేసి క్యాడర్ ను ఉత్తేజ పర్చాలని జగన్ భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంలో జగన్ ఇక కార్యకర్తలకు, నేతలకు అందుబాటులో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారని, ఈ మేరకు ఇప్పటికే నియోజకవవర్గాల నేతలకు కూడా సమాచారం అందించారని తెలిసింది. ఇప్పటికే నియోజకవర్గాల ఇన్ ఛార్జులను మార్చిన జగన్ త్వరలోనే అన్ని నియోజకవర్గాలకు పూర్తి స్థాయి నియామకాలు చేపట్టడమే కాకుండా బూత్ లెవెల్ కమిటీల ఏర్పాటు ఎంత వరకూ వచ్చిందన్న దానిపై కూడా ఫోకస్ పెట్టనున్నట్లు తెలిసింది. కొత్త ఏడాది నుంచి జగన్ నయా ప్లాన్ తో జనం ముందుకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. అన్ని వర్గాలను కలుపుకుని వెళ్లేలా జగన్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ కేసులకు భయపడి బయటకు రాని నేతలు కూడా ఇక బయటకు వస్తారని పార్టీ నాయకత్వం భావిస్తుంది. రాకపోతే ప్రత్యామ్నాయ నేతలను నియమించడానికి తగిన సమయం కూడా తమకు ఉంటుందని అంటున్నారు.

## ఏపీలో హస్త కళలకు మరింత ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి

ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ హస్త కళల వారోత్సవాలు (డిసెంబర్ 8%-%14) సందర్భంగా భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024కు సంవత్సరాలకు సంబంధించి అవార్డులు ప్రకటించిందన్నారు. ఏపీకి 2023 సంవత్సరానికి రెండు అవార్డులు, 2024 సంవత్సరానికి ఒక అవార్డుతో పాటు రెండు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు లభించాయన్నారు. 2023కు సంబంధించి, మహిళల విభాగంలో శ్రీ కృష్ణ చరిత తోలు బొమ్మల తయారీలో డి.శివమ్మకు శిల్ప గురు అవార్డు లభించిందన్నారు. కలంకారి హ్యాండ్ పెయింటింగ్‌లో విజయలక్ష్మికి జాతీయ హస్తకళ అవార్డు వరించిందన్నారు. 2024కు సంబంధించి ఏటికొప్పాక బొమ్మల తయారీలో గోర్సా సంతోష్ కు జాతీయ అవార్డు, తోలు బొమ్మల తయారీలో కందాయ్ అంజన్నప్పకు, క్రాఫ్ట్ లో తోలుబొమ్మల తయారీ విభాగంలో ఖండే హరనాథ్ కు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు వరించాయన్నారు. అవార్డు గ్రహీతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారన్నారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితంగానే అవార్డులు వరించాయన్నారు. కళాకారుల సంక్షేమంతో పాటు హస్తకళా రంగాన్ని కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. కళాకారులకు శిక్షణతో పాటు ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోందన్నారు. హస్త కళాకారులకు ఆర్థిక భరోసాతో కూడిన గౌరవ ప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. హస్త కళల రంగానికి విశేష ప్రోత్సాహమందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అవార్డులు అందుకున్న కళాకారులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. జాతీయ అవార్డులు అందిన స్ఫూర్తితో హస్త కళలకు మరింత ప్రాచుర్యం కల్పించేలా కృషి చేస్తామన్నారు.

**13న అవార్డు గ్రహీతలకు సన్మానం**

అవార్డు గ్రహీతలకు ఈ నెల 13న శ్రీకాళహస్తిలో సన్మానించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇదే కార్యక్రమంలో వంద మంది హస్త కళాకారులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల విలువ చేసే టూల్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి సవిత వెల్లడించారు.

## రాజధాని అమరావతిలో కీలక ప్రాజెక్టులు

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు పండితులు %-% 227 మంది, హిందీ పండితులు %-% 91 మంది మరియు శారీరక విద్యా ఉపాధ్యాయులు %-% 99 మందిని, స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రానికి వచ్చే ఈ పెట్టుబడుల వలన స్థానిక యువతకు ఉద్యోగాలు, రైతులకు ప్రాసెసింగ్ విలువ పెంపు, సౌర శక్తి మరియు బయోఫ్యూయెల్స్ వంటి గ్రీన్ టెక్నాలజీల ప్రోత్సాహం, జిల్లాల్లో పరిశ్రమల వికేంద్రీకరణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటం కంప్యూటింగ్, ఎలక్ట్రానిక్స్ తయారీ మరియు ఐటి రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర క్యాబినెట్ 11 కీలక ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి మొత్తం రూ.1,421.2 కోట్ల పెట్టుబడితో, 3,057 ప్రత్యక్ష ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ప్రాజెక్టులను త్వరితగతిన నెలకొల్పేందుకు ప్రభుత్వం షరతులతో కూడిన రాయితీలను కల్పించేందుకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది.

## పల్లెల్లో రోడ్లకు మహర్దశ.. అది మీ చలువే!


-మొదటిపేజీ తరువాయి

రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్ ఉన్నారు. మొదటి విడతగా పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణలకు నిధులు మంజూరు చేస్తూ ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. 157 నియోజకవర్గాల్లో 1299 రోడ్ల పటిష్టత చేపట్టనున్న పంచాయతీ రాజ్ శాఖ. రూ. 2123 కోట్ల మేర సాస్కీ నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ.

26 జిల్లాల పరిధిలోని 157 నియోజకవర్గాల్లోని 4007 కిలో మీటర్ల మేర రోడ్లను పటిష్టపరిచేలా మొదటి విడతలో కార్యాచరణ చేశారు.

## విశాఖ మరో గ్రేటర్ పరిధి

**విశాఖపట్టణం :** విశాఖ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. జగన్ సర్కార్ విశాఖను పాలన రాజధానిగా ప్రకటించింది. కానీ ఎటువంటి అభివృద్ధి చేయలేదు. రుషికొండపై భవనాలు నిర్మించింది. కానీ అవి ఎందుకు నిర్మించిందో మాత్రం చెప్పలేదు. కూటమి ప్రభుత్వం అలా కాదు. విశాఖ నగరానికి పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలను తెస్తోంది.



మిగతా ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. అనుబంధ పరిశ్రమలు సైతం పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ నగరాన్ని మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ తరహాలో బల్దియా చేయాలనుకుంటోంది. తాజాగా వివిధ నియోజకవర్గాల్లో ఉన్న 70 పంచాయితీలను మహా విశాఖ నగరపాలక సంస్థలు విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకుంది. విశాఖ నగర ప్రస్థానం చూస్తే మాత్రం క్రమేపి ఎదుగుతూ వస్తోంది. అయితే వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టిపెట్టారు విశాఖపట్నం పై.. అయితే అది అభివృద్ధి పరంగా రాజకీయంగా తన ముద్ర చాటుకునేందుకు విశాఖను వేదికగా చేసుకున్నారు. ఎప్పుడు హడావిడితో నడిచేది వైసిపి హయాంలో విశాఖ నగరంలో. ప్రాంతీయ సమన్వయకర్తలతో పాటు వైసీపీ నేతల తాకిడి అధికంగా ఉండేది. దీంతో నగరవాసులు ఒక రకమైన ఆందోళన కనిపించేది. ఆ హడావిడి కి తగ్గట్టు ఎటువంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు.. పైగా కొంతమంది వైసీపీ నేతలపై పెద్ద ఎత్తున భూకబ్జా ఆరోపణలు వచ్చాయి. ఆంధ్ర యూనివర్సిటీ భూముల్లో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ అప్పట్లో జరిగింది. ఈ పరిణామాల క్రమంలో విశాఖ ప్రజలు చాలా ఆందోళనకు గురయ్యారు. అభివృద్ధి జరగకపోగా నగరంలో ఈ గందరగోళ పరిస్థితులు ఏమిటి అని ఎక్కువమంది ప్రశ్నించారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రజల్లో ఉన్న ఆందోళన కారణం. దానిని గుర్తించింది కూటమి ప్రభుత్వం. ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా విశాఖను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం విశాఖలో ఉన్న ప్రాంతాలన్నింటినీ గ్రేటర్ పరిధిలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఇటు భీమిలి, అటు గాజువాక, పెందుర్తి పరిధిలో ఉన్న అన్ని పంచాయితీలు గ్రేటర్లో విలీనం కానున్నాయి. ఇటీవల పంచాయతీలు చేర్పుల మార్పులకు సంబంధించి ప్రభుత్వం ఉన్న నిషేధాన్ని తొలగించింది. దీంతో టీడీపీ ఎమ్మెల్యేలు ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఇచ్చారు. పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ముందే ఈ 70 పంచాయితీలు గ్రేటర్ పరిధిలోకి రానున్నాయి. అయితే పరిస్థితి చూస్తుంటే ముమ్ముందు అటు విజయనగరం, ఇటు అనకాపల్లి పరిధిలో సైతం చాలా ప్రాంతాలు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చి పరిస్థితి అయితే ఉంది. అదే జరిగితే గ్రేటర్ విశాఖ మరో బల్దియా కావడం ఖాయం.

# వినూత్న ఆలోచనతో మన వీధి-మన బాధ్యత కార్యక్రమం




**ప్రజాజ్యోతి న్యూస్, సాలూరు సాలూరు పురపాలక సంఘం తే:11-12-2025 ది.:** గౌ " జిల్లా కలెక్టర్ పార్వతీపురం మన్యం జిల్లా వారు వినూత్న ఆలోచనతో మన వీధి-మన బాధ్యత కార్యక్రమంలో భాగంగాగౌ " కమిషనర్ టీ.టీ రత్న కుమార్ గారు ఆదేశాల మేరకు మరియు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ %ూ%.బాలకృష్ణ గారు మరియు మున్సిపల్ (%ఱ.జు%) ప్రసాద్ రావు గారు ఆధ్వర్యంలో పురపాలక సంఘంలో ఉన్న 14 వ వార్డు బంగారమ్మ కాలనీ వార్డును స్వచ్ఛ వార్డ్ గా గుర్తించి ఆ వార్డులో ఉన్న మహిళలతోమన వీధి-మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించి తమ ఇంటి నుండి వచ్చిన వ్యర్థాలను ఆరుబయట కాలువలో పారబోయకుండా తమ ఇంటికి వచ్చిన పారిశుధ్య కార్మికునికి తడి చెత్త, పొడి చెత్త మరియు ప్రమాదకరమైన చెత్తలను వేరుచేసి అందించాలని తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ తమ వీధులను స్వచ్ఛ వీధులుగా స్వచ్ఛ వార్డులుగా తీర్చిదిద్దడానికి స్థానిక ప్రజలు సహకరించాలని అవగాహన కల్పించడంమైనది.అలాగే వార్డుల్లో రోజువారి పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా కాలువల్లో పూడిక తీత పనులు గార్బేజ్ లిఫ్టింగ్ రోడ్డు తుడిపించుట వంటి పారిశుధ్య పనులు నిర్వహించడం జరుగుతుంది.వార్డుల్లో ఉన్న షాపులలో, హోటల్లో తప్పకుండా చెత్తబుట్టన ఏర్పాటు చేసి తమ షాపుల నుండి వచ్చిన వ్యర్థాలను డెస్ట్ బిన్స్ లో వేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రతంగా ఉంచుకుంటూ దోమలు మరియు క్రిమి కీటకాలు వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక కాలనీ వాసులకు ఆదేశించడమైనది.ఈ రోజు మన వీధి-మన బాధ్యత కార్యక్రమంలో పురపాలక సంఘ పరిధిలో ఉన్న 6 వ సచివాలయం 14 వ వార్డ్ బంగారమ్మ కాలనీ ఉన్న మహిళలతో

# అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం:ఎమ్మెల్యే వసంత..!!





## రహదారుల అభివృద్ధికి రూ.11.22 కోట్లు..!

**ఇబ్రహీంపట్నం/జి.కొండూరు:( డిసెంబర్ 11, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరులో 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డి.ఎం.ఎఫ్ నిధులతో నిర్మించనున్న షాదీఖానా భవన నిర్మాణానికి శంకుస్థాపనకార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...మైలవరం నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ రహదారుల అభివృద్ధికి 11.22 కోట్లు రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందన్నారు. పేదలకు సంక్షేమ పథకాల అమల్లో కూడా రాజీ పడటం లేదన్నారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతున్నట్లు తెలిపారు. అలాగేమైలవరం నుంచి చంద్రాల వరకు రహదారిని ఇప్పటికే 6 కోట్ల రూపాయలతో అభివృద్ధికి చేస్తుండగా, మన నియోజకవర్గం దాటే వరకూ రహదారి పూర్తిగా అభివృద్ధి చేసేందుకు మరో రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే దీనికి కూడా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలి పారు.అలాగే తాజాగా మంజూరైన 11.22 కోట్ల రూపాయలు పంచాయతీ రాజ్ నిధులతో నియోజకవర్గంలోని గ్రామాల్లో 20.149 కిలోమీటర్ల పొడవునా 6 రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే రెడ్డిగూడెం మండలంలోని విజయవాడ-విస్సన్నపేట రోడ్డు నుంచి అన్నేరావుపేట వరకు రోడ్డు అభివృద్ధికి రూ.3.30 కోట్లు, ఎం.ఎన్.కె రోడ్డు నుంచి మాధవరం వయా కూనపరాజుపర్వ వరకు రోడ్డు అభివృద్ధికి రూ.2.64 కోట్లు, విజయవాడ-విసన్నపేట రోడ్డు నుంచి నరుకుళ్లపాడు వరకు రూ.2.20 కోట్లు, మైలవరంలోని ఎంపీపీ కార్యాలయం నుంచి రోడ్డు అభివృద్ధికి రూ.54 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో రోడ్డు అభివృద్ధికి రూ.89 లక్షలు, జి.కొండూరు మండలంలోని కవులూరు-శాంతినగర్ రోడ్డు అభివృద్ధికి రూ.1.65 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగానే ముస్లిం సోదరులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు ఘనస్వాగతం పలికారు. చిరకాల వాంఛ అయిన షాదీఖానా నిర్మాణానికి నిధులు కేటాయించడంతో ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్







## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

**గొల్లపూడి/జి.కొండూరు:( డిసెంబర్ 11, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార గా ప్రజా దర్బార్ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి తక్షణ పరిష్కారానికి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్లస్థలాల క్రమబద్ధీకరణ, రైస్ కార్డులు, ఉపాధి, పెన్షన్లు, దివ్యంగుల సర్టిఫికెట్లు మంజూరు తదితరాలతో పాటు వివిధ రెవెన్యూ సేవలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ..ప్రజల కష్టాలు తీర్చడంతో పాటు ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రతివారం క్రమం తప్పకుండా 'ప్రజాదర్బారు'ను నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ప్రజలు వ్యయప్రయాసలకోర్చి నిత్యం కార్యాలయాల చుట్టూ తిరగకుండా నియోజకవర్గ స్థాయితో పాటు ఎక్కడికక్కడ మండల కేంద్రాల్లో తమ సమస్యలు తెలియజేసే అవకాశాన్ని పీజీఆర్ఎస్ కార్యక్రమాలు కల్పిస్తున్నాయన్నారు. ఇందులో జిల్లా అధికారులను సైతం భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఇప్పటికే రెడ్డిగూడెం, మైలవరం, జి.కొండూరు మండలాల్లో ప్రజాదర్బారు కార్యక్రమాలను నిర్వ హించి నట్లు వెల్లడించారు. జవాబుదారీతనంతో కూడిన సుపరి పాల న అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంద న్నా రు. అధికార యంత్రాంగాన్ని ప్రజల చెంతకు తెస్తున్నట్లు పేర్కొ న్నారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వసంత అధికారులకు తెలిపారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే పీజీఆర్ఎస్తో పాటు స్థానిక సచివాలయాల దృష్టికీ తీసుకురావచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), నియోజకవర్గ బీజే పీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం-ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు,డిసెంబరు 11( ప్రజా జ్యోతి )**దువ్వూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు,అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ తెలిపారు.

# కవలమ్మ మృతికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే వసంత..!





**కొండపల్లి/జి.కొండూరు:( డిసెంబర్ 11, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**కొండపల్లి మున్సిపాలిటీలోని 24వ వార్డు కౌన్సిలర్ పులి అరుణకుమారికి మాతృవియోగం కలిగింది. ఆమె మాతృమూర్తి పచ్చిగోళ్ల కవలమ్మ గురువారం మృతి చెందడం తో.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం కొండపల్లి మున్సిపాలిటీ చైతన్య నగర్ లోని వారి నివాసానికి విచ్చేసి ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పులి అరుణకుమారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మల బండ హైస్కూల్ పక్కన చెత్తచెదరం - అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబరు 11 :** గుడిబండ :మండలంలోని జమ్మల బండ పంచాయతీలో హై స్కూల్ పక్కన ఉన్న పంచాయతీ స్థలంలో పిచ్చి మొక్కలు, చెత్తచెదరంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి శుభ్రత చర్యలు చేపట్టకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన ఈ పరిస్థితి, ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఇది పిల్లల భవిష్యత్తుతో పాటు గ్రామ శుభ్రతను కూడా ప్రభావితం చేస్తోంది. అధికారులు స్పందించకపోతే, మేమే శ్రమదానంగా శుభ్రం చేయాల్సిన పరిస్థితి వస్తోంది" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే స్పందించి, పిచ్చిమొక్కలు తొలగించి, చెత్తచెదరాన్ని శుభ్రం చేయాలని వారు పంచాయతీ అధికారులను కోరుతున్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు మండల వైద్యాధికారిణి షేక్ రోషిణి



**దువ్వూరు, డిసెంబరు 11( ప్రజా జ్యోతి )** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సంచార చికిత్స కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రోషిణి పేర్కొన్నారు .గురువారం మండలంలోని చిన్నసింగనపల్లె గ్రామములో 104 వాహనం ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ షేక్ రోషిణి గ్రామాని కి విచ్చేసి ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానాన్ని పరిశీలిస్తూ ఈ ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానం ద్వారా దాదాపు 14 రకాల పరీక్షలు 65 రకాల మందులను అందించడం జరుగుతుందని,ప్రభుత్వం అందించే అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమం లో పిహెచ్ఎన్ శాంతకుమారి,సిహెచ్ ఓ చొక్కం హరిచందన, ఏఎన్ చంద్రకళ,104 డీఈవో రామచంద్రారెడ్డి, ఆశాకార్యకర్తలు గ్రామస్తులు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# వైద్యాధికారుల దాతృత్వం...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..:** పామిడి ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి మిత్ర బృందం ఎన్సిసి విద్యార్థులకు అవసరమైన 10 డమ్మీ ఎస్ ఎల్ ఆర్ తుపాకులను అందజేసి దాతృత్వం చాటుకున్నట్లు పామిడి %జ% ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆ పాఠశాల ఎన్ సీసీ యూనిట్ ఏఎన్ఓ రామాంజనేయులు ఏర్పాటు చేసిన సమావేశానికి వైద్యాధికారి శివ కార్తీక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్ సి సి విద్యార్థులు శిక్షణ పొందడానికి అవసరమైన డమ్మీ తుపాకులను అందజేయడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. దాతలు చేసిన సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వైద్యు డి చేతుల మీదుగా విద్యార్థులకు తుపాకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ అధికారి వై. రామాంజనేయులు , ఉపాధ్యాయుడు రామ్మోహన్, మాజీ సైనిక అధికారి లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు అన్ని విదాలా అండగా ఉంటున్న కూటమి ప్రభుత్వం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 11.:** రాష్ట్రంలో రైతులకు కూ టమి ప్రభుత్వం అన్ని విదాలుగా అండగా నిలుస్తున్నదని సాగు నీటి సంఘం అధ్యక్షులు గొ ట్టుముక్కల సూర్యనారాయణరాజు అన్నారు. పోడూరు మండలం వేడంగిలో రైతు భరోసా కేంద్రం వద్ద పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రైతులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం లో మంత్రి రామానాయుడు అన్ని గ్రామాలలో పాడి రైతులకు ప్రభుత్వ 50 శాతం సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ అందేలా చూస్తున్నారన్నారు న్నారు. కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ (బుజ్జి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకు పలు పథకాలు అమలు చేస్తున్నదని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యర్రంశెట్టి నర్సింహారావు ఉప సర్పంచ్ వీరగొమ్ముల వెంకట కృష్ణ మాజీ సర్పంచ్ కుక్కల బేబీ మునీంద్రరావు వార్డు మెంబర్ బొలిశెట్టి నాగ రమేష్ లు పశువుల దాణా బస్తాలను పంపిణీ చేశారు. టీడీపీ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు బాలం పురుషోత్తం కొర్రకూటి హరి సొసైటీ డైరక్టర్లు గుడాల ప్రసాద్ లంకలపల్లి రమేష్ టీడీపీ జనసేన నాయకులు జక్కంపూడి జయరాం గుడాల నారాయణ రావు జక్కంశెట్టి బ్రహ్మం అకెన సత్యనారాయణ తదితర కూటమి నాయకులు సిబ్బంది కిరణ్, నాగేంద్ర పాల్గొన్నారు.

# మానవసేవే - మాధవసేవ

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**డిసెంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జమ్మలమడుగు వద్ది రాల నందు నివాసం ఉంటున్న చాపిరాల్ల రామ సుబ్బమ్మ(85) అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాక పోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈ రోజు 3 గంటలకు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చే యూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, మునీంద్రా, కిరణ్, అశోక్.కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,ప్రసన్న కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము. 82972 53484,9182244150.

# అట్టహాసంగా కడప డివిజన్ లీప్ టీచర్స్ క్రికెట్ మరియు త్రోబల్ టోర్నమెంటు ప్రారంభోత్సవం




**డిసెంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజీ నందుకడప డివిజన్ క్రికెట్ మరియు త్రో బాల్ లిప్ టీచర్స్ టోర్నమెంట్ కు కమలాపురం శాసనసభ్యులు పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయుల గురించి మాట్లాడుతూ ఎప్పుడూ చదువు చదువు అంటూ పిల్లలతో గడిపే మీకు మైండ్ రిలీఫ్ కోసం రాష్ట్ర ప్రభుత్వము ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతున్నది. మీ ఉత్సాహం చూస్తుంటే నాకు చాలా సంతో షంగా ఉంది 60 సంవత్సరాలు పైబడిన టీచర్స్ ఇందులో చాలా మంది ఉన్నారు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఈ మూడు రోజులు సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను. అలాగే రేపు సంవత్సరం నుండి ఇలాంటి పోటీలకు ఇంకా ఒకటి రెండు గేమ్స్ ఆడ్ చేసి నవంబర్ మాసంలో నిర్వహించే విధంగా చూస్తాను అని చెప్పడం జరిగినది. ఉపాధ్యాయులకు మేలు చేసే దానికి ఈ ప్రభుత్వం ముందుంటుంది అని కూడా చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలోకడప డివిజన్ కోఆర్డినేటర్ ఎంఈఓ గంగాధర్ నాయక్, వేటూరి రామచంద్ర రెడ్డి, రిటైర్డ్ డి వై ఈవో నాగమణి రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ చక్రపాణి రెడ్డి, 9 మండలాల విద్యాశాఖ అధికారులు మరియు 9 మండలాల క్రికెట్ మరియు త్రో బాల్ ఆడే క్రీడాకారులు పాల్గొన్నారు. మ్యాచ్ నిర్వహణ అధికారులుగా వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్ రెడ్డి, జిలాని భాష రామచంద్ర, రమణమ్మ,సంతోషి, నరేంద్ర, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రెండవ రోజు రిలే దీక్షలు




**డోన్(ప్రజాజ్యోతిన్యూస్:** పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను గత మూడు నెలల క్రితం తెల్లవారుజాము రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు జెసిబిలతో కూల్చివేయడం చాలా దుర్మార్గమని గుడిసెలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆందోళన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ఆర్డీవో అర్హులైన లబ్ధిదారులకు ఎక్కడ మీరు గుడిసెలు వేసుకున్నారో అక్కడే ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని కావున మీరు చెప్పిన విధంగానే మేము నిజమైన లబ్ధిదారులం మాకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటి పట్టాలు పంపిణీ చేసి మాట నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శి నక్కి శ్రీకాంత్ రామాంజనేయులు డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు రెండవ రోజు గుడిసేవాసుల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ,మండల కార్యదర్శి నక్కీ శ్రీకాంత్, రామాంజనేయులు, సిఐటియు నాయకులు,చిన్న రహిమాన్, సిఐటియు,ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అనేకమంది నిరుపేదలు సొంత ఇల్లు లేక ఉన్న ఇండ్లకు అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నో ప్రభుత్వాలు మారిన పేద ప్రజల సొంత ఇంటి కల నేటికీ నెరవేరకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నాయని వారన్నారు. పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులకు కానీ ప్రజా ప్రతినిధులు కానీ చేతులు రావడం లేదు కానీ వందల ఎకరాల ప్రభుత్వానికి భూములను రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. పట్టణంలో ప్రభుత్వానికి చెందిన 503 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని 3.00ఎకరాల భూమిలో పట్టణంలోని శ్రీరామనగర్, వైయస్సార్ నగర్, కొండపేట,చిగురుమానిపేట, పాతపేట కాలనీలకు చెందిన ఇండ్లు లేని నిరుపేదల 100 పేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే దొంగల్లాగా వచ్చి పేద ప్రజల గుడిసెలు కూల్చి వేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. కావున విచారణ నిర్వహించి అర్హులైన వారి గుడిసెల స్థలాలకు ఇంటి పట్టాలు ఇచ్చి ,పక్కా గృహాలు మంజూరు చేసి వారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్య చెప్పిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్స్ స్టు) సీపీయం పార్టీ ఆధ్వర్యంలో గుడిసేవాసులతో కలిసి మరిన్ని దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో అశోక్, సిరినా, బీబీ, ఇర్ఫాన, మాధవి లతో పాటు గుడిసేవాసులు పాల్గొన్నారు.

# జిల్లాలో యధావిధిగా విమానయాన సేవలు

## ప్రెస్ మీట్ లో కడప ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పోద్దార్



**ఆగస్టు 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లాలో ఎప్పటిలాగే యధావిధిగా విమానయాన సేవలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించనున్నామని.. కడప ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పోద్దార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం కడప మిమానాశ్రయంలో ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొద్దార్..ఇటీవల ఇండిగో విమాన సేవల సంక్షోభం అనంతరం భవిష్యత్తులో కడప విమానాశ్రయం అందించే మెరుగైన సేవలను ప్రెస్ మీట్ ద్వారా వివరించారు.

1) 2025 డిసెంబర్ మొదటి వారంలో జరిగిన ఇండిగో సంక్షోభం తరువాత, ప్రస్తుతం కడప విమానాశ్రయం సాధారణంగా పనిచేస్తోంది. అన్ని విమానాలు నిర్ణీత సమయానికి నడుస్తున్నాయి.

2) సగటున ప్రతిరోజూ 200 మంది ప్రయాణికులు కడప విమానాశ్రయానికి రాకపోకలు సాగిస్తున్నారు.

3) 04/12/2025న విమాన రాకపోకలలో 2 గంటలకు పైగా ఆలస్యం జరిగింది. అయితే, డిసెంబర్ 5వ తేదీ మినహా కడప విమానాశ్రయంలో ఎటువంటి విమాన రద్దు జరగలేదు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఇండిగో సంస్థ ముందుగానే సమాచారం అందించింది. ప్రస్తుతం కడప విమానాశ్రయంలో ప్రయాణికులకు సంబంధించి డెలివరీ చేయాల్సిన బ్యాగేజీ ఏదీ పెండింగ్లో లేదు.

4) విమానాలు ఆలస్యమైన సమయంలో, అక్కడ చిక్కుకుపోయిన ప్రయాణికుల కోసం ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆ ఇండియామరియు ఇండిగో ఎయిర్లైన్స్ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాయి. సెక్యూరిటీ హెరీల్డ్ ఏరియాలో తగినన్ని సీట్లు, సరిపడా తాగునీరు మరియు స్నాక్ బార్ అవుట్లెట్ స్నాక్స్ అందుబాటులో ఉంచారు. వాష్రూమ్లను శుభ్రం చేయడానికి అవసరమైన పారిశుధ్య సిబ్బందిని మోహరించారు..

5) ప్రస్తుతం ఇండిగో హైదరాబాద్కు ప్రతిరోజూ మరియు చెన్నై/ విజయవాడకు రోజు మార్చి రోజు విమానాలను నడుపుతోంది.

6) హైదరాబాద్ నుండి విమానం ప్రతిరోజూ మధ్యాహ్నం 12:40 గంటలకు వచ్చి, అక్కడి నుండి చెన్నై /విజయవాడకు (రోజు మార్చి రోజు) వెళ్తుంది.

7) హైదరాబాద్ కు వెళ్లే విమానం ప్రతిరోజూ సాయంత్రం 3:30 గంటలకు ఉంటుంది.

8) హైదరాబాద్ మరియు చెన్నై విమానాలు ప్రయాణికులకు గల్ఫ్ దేశాలకు మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లే కనెక్టింగ్ విమానాలను అందుకోవడానికి సహాయపడతాయి.

9) ప్రయాణికుల సౌకర్యార్థం స్నాక్స్ బార్ మరియు కార్ రెంటల్ సర్వీసెస్ వంటి కొత్త సదుపాయాలు విమానాశ్రయంలో ప్రవేశపెట్టబడ్డాయి.

10) త్వరలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ప్రారంభం కానుంది.

11) ప్రయాణికుల సహాయార్థం 'మేఐ హెల్ప్ యు' డెస్క్ కూడా త్వరలో ప్రారంభం కానుంది.

12) కొత్త బేబీ కేర్ (శిశు సంరక్షణ) సేవ కూడా త్వరలో ప్రారంభం కాబోతోంది.

13) సెక్యూరిటీ హెల్డ్ ఏరియాలో కొత్త స్నాక్ బార్ సౌకర్యం త్వరలో ప్రారంభం కానుంది.

14) హైదరాబాద్ నుండి కడపకు మరో రోజువారీ విమానం మరియు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరులకు రోజువారీ విమానాలు నడపడం వంటి కొత్త మార్గాలను జోడించాలని ఇండిగో మరియు ఇతర విమానయాన సంస్థలను కోరింది.

15) కడప విమానాశ్రయంలో 2023 నుండి నైట్ ల్యాండింగ్ (రాత్రి వేళ విమానాలు దిగే) సౌకర్యం అందుబాటులో ఉంది.

16) ఎయిర్ బస్ ఎ320 వంటి పెద్ద విమానాలకు అనుకూలంగా ఉండేలా 2022లో ధన్వాను 2515 మీటర్లకు విస్తరించారు.

17) కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి, ఇది మార్చి- ఏప్రిల్ 2020 నాటికి పూర్తవుతుందని అంచనా. దీని పీక్ అవర్ సామర్థ్యం 700 మంది ప్రయాణికులు (350-350) మరియు వార్షిక సామర్థ్యం 1.01 మిలియన్ ప్రయాణికులు, ప్రస్తుతం 60% భవన నిర్మాణం పూర్తయింది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.260 కోట్లు.

18) ఈ కొత్త భవనం మొత్తం 16,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. ఇందులో సెంట్రలైజ్డ్ ఏసీ, 24 చెక్-ఇన్ కౌంటర్లు, 2 కన్వేయర్ బెల్టు 5 బోర్డింగ్ గేట్లు, 3 ఏరోబ్రిడ్జు, 2 ఎస్కలేటర్లు, లిఫ్టు, రెస్టారెంట్, స్నాక్ బార్, రిటైల్ అవుట్ లెట్లు, చైల్డ్ కేర్ రూమ్ మొదలైన అన్ని ఆధునిక సౌకర్యాలు ఉంటాయి.

19) కొత్త టెర్మినల్ అందుబాటులోకి వచ్చిన తర్వాత, కడప విమానాశ్రయం ఒకేసారి 7. ఎయిర్బస్ ఎ320 విమానాలను హ్యాండిల్ చేయగలదు.

20) కొత్త కార్ పార్కింగ్ ప్రాంతంలో 375 కార్లు మరియు 100 స్టాఫ్ కార్లను పార్క్ చేసే సామర్థ్యం ఉంటుంది.

21) కొత్త టెర్మినలు ఎక్కువ మానవ వనరులు అవసరమవుతాయి, తద్వారా స్థానిక ప్రజలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

22) కడప విమానాశ్రయం నుండి కడప నగరానికి బస్సు సర్వీసును పరిగణలోకి తీసుకోవాలని స్థానిక ఎంపీని మరియు జిల్లా యంత్రాంగాన్ని ఏ ఏ ఐ కోరింది.

23) ఏపీఎస్ఆర్టీసీ బస్సుల కోసం విమానాశ్రయంలో బస్ స్టాప్ ఇప్పటికే ఏర్పాటు చేయబడింది.

24) కొత్త ఏటీసీ టవర్ మరియు కొత్త ఫైర్ స్టేషన్ ఏర్పాటు విషయం కూడా ఏ ఏ ఐ మేనేజ్ మెంట్ పరిశీలనలో ఉంది.

25) ఫ్లైట్ (ట్రైనింగ్ స్కూల్ త్వరలో ప్రారంభం కానుంది. ఇది కడప యువతకు భవిష్యత్ పైలట్లుగా మారడానికి అవకాశం కల్పిస్తుంది.

26) స్థానిక సంస్థలు లేదా వ్యాపారుల నుండి డిమాండ్ ఉంటే, కడప విమానాశ్రయం నుండి కార్గో (సరుకు రవాణా) కార్యకలాపాలను ప్రారంభించాలని ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా యోచిస్తోందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తోపాటు ఆపరేషన్స్ మేనేజర్ దామోదర్ రెడ్డి, ఎస్పీ ఏఎఫ్ కె.ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 12న అంగన్వాడీల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన విజయవంతం చేద్దాం!!

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు
మాదరాజు గంగాధర్ ,మంగిరి సాంబశివ

**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 11 ప్రజా జ్యోతి :** అంగన్వాడీలకు ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని, అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 12న అంగన్వాడీలు తలపెట్టిన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గంగాధర్,సాంబశివ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా అంగన్వాడిలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటి అమలు చేయాలని డిసెంబర్ 12న రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ఆందోళనలలో ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం పాల్గొని విజయవంతం చేద్దామన్నారురాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదనీ రాష్ట్రంలో మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేసి సెంటర్ నిర్వహణకు ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశంబర్ లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారాని సమ్మె ముగింపు సంద౯ర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతా మని ఇతర సమస్య లు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారనీ అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదన్నా రు. రాష్ట్రంలో ఇటీవల 4687 మినీసెంటర్లను మెయిన్ సెం టర్లుగా మారు స్తూ జీఓ ఇచ్చినందుకు అభినందనలునీ ఇంకా 1810 మినీ సెంటర్లలో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మా ర్చలేదనీ కొంత మంది మినీ వర్కర్లకు 10 వ తరగతి పాస్ అ యిన మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయలేదన్నారు. గ్రాట్యూటీ జీఓ నెం.3 ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గైడ్ లైన్స్ రూపొందించలేదనీ సంక్షేమ పథకాలు అమలుకావడంలేదు హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్యం వలన అర్హులకు ప్రమో షన్లు రావడంలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి 5 సంవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాల న్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని అంగన్వాడి ల కనీససమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక.

టీడీపీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.
టిడిపిలో చేరిన వైసీపి ముఖ్య నేతలు వీరబల్లి నాగ బసిరెడ్డి
తెలుగుదేశంలో చేరిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సొంత గ్రామం వైసిపి ముఖ్య నేతలు.

**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 11 ప్రజా జ్యోతి :** విజయవాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సమక్షంలో వైసీపీ నుండి పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు వారికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సొంత గ్రామం రామాపురం (మం) సుద్దమల్ల గ్రామానికి చెందిన పలువురు ముఖ్య వైసీపీ నేతలు మంత్రి మండిపల్లి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ మండల నాయకులు ఎస్బిఎమ్ఎస్ గ్రూప్స్ అధినేత వీరబల్లి నాగ బసిరెడ్డి మాట్లాడతూ.. వైసీపీ వైఫల్య పాలనతో విసిగిపోయిన ప్రజలు, నాయకులు ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తుకు హామీ ఇచ్చే పార్టీగా తెలుగు దేశం పార్టీనే విశ్వసిస్తున్నారని మంత్రితో పేర్కొన్నారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విశ్వాసం, నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. ఇలాంటి చేరికలు రాబోయే రోజుల్లో మరింత పెరుగుతాయని, టీడీపీ బలోపేతం అవుతుం దని విశ్వాసం వ్యక్తం చేశారు. రాయచోటి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ, ప్రజల పట్ల ఎల్లప్పుడూ అండగా నిలిచి, వారి సమస్యలను తనవిగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి త్యాగం, కృషి పట్ల గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపై విశ్వాసంతో ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన శ్రీకాంత్ రెడ్డి ముఖ్య నాయకులు నాగ సునీల్ కుమార్ రెడ్డి, లోకేష్ , అశోక్, అబీభాష, పేట మధు, పేట శ్రీకాంత్, హరి రెడ్డి, అంజాద్ భాషా, షేక్ జిలానీ,షేక్‌వల్లి, పెదరాయుడు, షేక్ అన్వర్, షేక్ కరి ముల్లా.



# గుడిబండ-మడకశిర రైతులకు శుభవార్త

8500 కోట్ల పెట్టుబడితో మెగా సౌర విద్యుత్ ప్రాజెక్టు – 5800 మందికి ఉపాధి




**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 11 :** గుడిబండ: మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ, మడకశిర మండలాల్లో రైతులకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే శుభవార్త. కూటమి ప్రభుత్వ సమిష్టి కృషితో చింత గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 8500 కోట్ల రూపాయల పెట్టుబడితో 2125 యూనిట్ల మెగా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 5800 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ సందర్భంగా గుడిబండ మండల రైతులు, ప్రజలు ఈ ప్రాజెక్టు సాధన కోసం నిరంతరంగా కృషి చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాతదేవరాయపల్లిలో వెలగని వీధిలైట్లు ...

ఇబ్బంది పడుతున్న ప్రజలు...
పట్టించుకోని అధికారులు...



**ఆత్మకూరు /అనంతసాగరం :డిసెంబర్ 11,ప్రజా జ్యోతి**

నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి మెయిన్ బజారులో వరుసగా నాలుగు విద్యుత్ స్థంబాలకు గత నెల నుండి వీధిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వీధి లైట్లు లేని కారణంగా రాత్రి వేళలో వీధిలో తిరగాలంటే భయం వేస్తుందని, విష పురుగులు తిరుగుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అన్నమయ్య కలెక్టర్‌కు రాష్ట్రంలో 17వ ర్యాంకు




**రాయచోటి డిసెంబర్ 11 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నిశాంత్ కుమార్ అధిక పనితీరుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత మొత్తం 583 ఫైల్స్ స్వీకరించగా, వాటిలో 482 ఫైల్స్‌ను నిర్ణీత గడువులోపే క్లియర్ చేశారు. ఒక్కో ఫైల్ను సగటున రెండు రోజుల వ్యవధిలో పరిష్క రించడం ద్వారా ఆయన పనితీరు రాష్ట్ర వ్యా ప్తంగా మెరుగ్గా నిలిచింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు రాష్ట్రంలో 17వ ర్యాంకు కేటాయించారు.

# నాగవంశాన్ని బీసీఏల్లోకి చేర్చడమే లక్ష్యం

– నాగవంశ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా
– ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి నాగవంశ సభ్యుల సమస్యలను తీసుకెళ్తా
– రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు



**రాజాం , ప్రజాజ్యోతి న్యూస్:** నాగవంశ కులాన్ని బీసీ డి నుండి బీసీ ఏ లోకి చేర్చేలా చేయడమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు అన్నారు. రాజాం నియోజకవర్గం అరసాడ గ్రామంలో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాగవంశ సాధికారిత సమితి సభ్యులు మద్దిల రమణి ,వైకుంఠ రావు , లచ్చుభుక్త సూర్యారావు , పకీరు నాయుడు , తుమ్మి లక్షుమ్ నాయుడు , గంగల లింగం నాయుడు , మద్దిల కృష్ణ ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రమణా రావు మాట్లాడుతూ నాగవంశ అభివృద్ధికి అన్ని విధాల పాటుపడతానన్నారు. నాగవంశ కుల సభ్యుల సమస్యలను బీసీ వెల్ఫేర్ శాఖా మంత్రి ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. గత ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ,కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేసిన ఎమ్మెల్యే కోట్ల



**ప్యాపిలి డిసెంబర్ 11 ప్రజా జ్యోతి:** ప్యాపిలి మండలం చిన్న పుదిల్లా గ్రామానికి చెందిన 12 ఏళ్ల అరువ జీవన్ అనే బాలుడికి తల భాగంలో శస్త్రచికిత్స అవసరమైన నేపథ్యంలో, చికిత్స ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయల) విలువైన ఎల్ఓసిని(LOC) గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సభ్యత్వం ఉన్న కుటుంబంలో ఏదైనా ప్రమాదవశాత్తు ఆ కుటుంబానికి ఏమైనా జరిగితే పార్టీ అండగా ఉండి ఆ కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు పార్టీ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు కొంగనపల్లి మధు, ప్రిన్సిపల్ మధు, దస్తగిరి తదితరులుపాల్గొన్నారు.

# వాజ్ పేయి విగ్రహావిష్కరణ కు వెళ్లిన ప్యాపిలి అనుదీప్



**ప్యాపిలి డిసెంబర్ 11 ప్రజా జ్యోతి:** ధర్మవరం పట్టణంలోని గురువారం రోజు భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం చాలా ఘనంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాదవ్ తోకలిసి ఆటల్ –మోదీ సూపరిపాలనలో భాగంగా ధర్మవరం ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బీహారి వాజపేయి విగ్రహావిష్కరణ కివిచ్చేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ గారిని కలిసి శాలువా తో సన్మానం చేసిన జాతీయ బి. సి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్ కుమార్ మంత్రిసత్యకుమార్యాదవ్ , బీజేపీన దేశానికి దిశానిర్దే శం చేసిన, విలువల రాజకీ యాన్ని నిలబెట్టిన మహానేత అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహాన్ని ప్రజల మధ్య ఆవిష్కరించడంచాలా సంతోషం అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాదవ్ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మస్కట్ నుంచి స్వదేశానికి వచ్చిన జుబేదా

మస్కట్ లో చిత్రహింసలకు గురి అవుతున్న జుబేదా బేగం అనే మహిళ భారతదేశానికి ఎట్టకేలకు చేరుకుంది



**గుంతకల్లు డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఈద్గా ఫంక్షన్ హాల్ లో టిడిపి మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో మస్కట్ నుంచి స్వదేశం చేరుకున్న జుబేదా బేగం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆర్థిక సహకారంతో గుంతకల్లుకు తీసుకువచ్చిన ట్లు పట్టణ టిడిపి మైనార్టీ సోదరులు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైనార్టీ సోదరులు ఫ్రూట్ మస్తాన్, గుజిరి ఖాజా లు మాట్లాడుతూ జుబేదాకు ఆర్థికంగా సామాజికంగా అండగా ఉంటామని తెలిపా రు. టిడిపి పట్టణ మైనార్టీ సోదరులు స్వదేశానికి తీసుకురావడానికి కృషిచేసిన కూటమి ప్రభుత్వానికి బాధితు రాలు జుబేదా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు నివాసం ఉండటానికి గృహం స్థలం లేదని, ఆర్థికంగా ఆదుకో వాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సద్దాం హుస్సేన్,పజ్లు, మస్తాన్, శంషుద్దీన్, బిల్వ మస్తాన్, ఫరూక్, డిల్లు, రంజాన్, తదితరులు పాల్గొన్నారు.

# మునగ సాగుపై అవగాహన కల్పించిన సమావేశం



**గుడిబండ, (ప్రజా జ్యోతి)డిసెంబర్ 11 :** సత్యసాయి జిల్లా గుడిబండ మండల కేంద్రంలోని ఎఫ్‌పిఒ కార్యాలయంలో ఈరోజు మునగ సాగు రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఫ్‌పిఒ అధ్యక్షురాలు రాములమ్మ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఉపాధి హామీ పథకం ఏపీఓ జగదీష్ పాల్గొన్నారు.సమావేశంలో మాట్లాడిన జగదీష్ మాట్లాడుతూ, “మునగ సాగు ద్వారా రైతులకు ఆర్థికంగా లాభాలు లభించడమే కాకుండా, ఉపాధి హామీ పథకం కింద అవసరమైన మద్దతు కూడా అందించబడుతుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు.అలాగే, ఉదయా ఆక్వా షేడ్ నెట్ అవుట్‌పుట్–ఇన్‌పుట్ బిజినెస్ గురించి కూడా చర్చించబడింది. రైతులకు మార్కెట్ లింకేజీలు, ఉత్పత్తి వ్యయాలు, ఆదాయ మార్గాలు వంటి అంశాలపై స్పష్టతని చ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ తిప్పన్న, ఎఫ్‌పిఒ సీసీ దేవరాజు, సీసీ రామాంజనేయులు, సిఎంఎస్ నరసింహ, ఏపీఎంఎస్ గోపాల్ రాజు, అనిల్, యాంకర్ పవిత్ర, సీఆర్‌పీలు రంజిత, రత్నమ్మ, బీవోడి కోశాధికారి దేవరాజమ్మ తదితరులు పాల్గొన్నారు. మునగ సాగు రైతులు, డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం



**చాగలమర్రి డిసెంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి మండలంలోని ఓ.జి.తాండా గ్రామం నందు స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ మరియు జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం వారి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య ఆళ్ళగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ గారు, డి.ఆర్.సి ఏ. ఒ వేంకటేశ్వర రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.సి. ఏ. డి. ఏ చెన్నయ్య గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సమగ్ర ఎరువుల యాజమాన్యం ద్వారానే నేల ఆరోగ్యం కాపాడుకోగలమని అదే విధంగా అధిక రసాయనిక ఎరువుల వాడకం వలన నేల ఆరోగ్యం దెబ్బతినడం కాకుండా పంటలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం "దర్తి మాతా బచావో" అనే నినాదంతో రైతులకు అవగాహన కల్పించడం ద్వారా అధిక రసాయనిక ఎరువులు మాత్రమే వాడకుండా పశువుల ఎరువు, పచ్చి రొట్టె ఎరువులు, జీవన ఎరువుల వంటి సమగ్ర ఎరువుల వాడకం వలన మొక్కకు అవసరమైన పోషకాలు అందించి మంచి దిగుబడి సాధించవచ్చును అదే విధంగా నేల సారవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆళ్ళగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు పంట భీమా, సబ్సిడీ క్రింద ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 29 న మాదిగల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**గుంతకల్లు డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** డిసెంబర్ 29 న గుంతకల్లు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ నందు మాదిగల మహా సమ్మేళనం సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుంద ని రాయల సీమ దళిత సంఘం (ఆర్డీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు తగరం రామాంజనే యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోటిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జింకల జగన్నాథ్ ఆంధ్రప్రదేశ్ కాటికా పుల సంఘం అధ్యక్షులు జగ్గిలి రమేష్, ఎస్సీ, ఎస్టీ సంరక్షణ సమితి అధ్యక్షులు ఎం. మహేంద్ర, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భీములింగ, ఎమ్మెస్ పి జిల్లా గౌరవ ఆధ్యక్షులు సి నర్సింహులు, టిడిపి ఎస్సీ సెల్ నియోజవర్గం ఇంచార్జ్ చికెన్ జగన్,ఎమ్మార్పీ ఎస్ గుంతకల్లు నియోజవర్గం ఇన్చార్జ్ ఎల్లి పాయల ఆనంద్ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 29న మాదిగల మహా సమ్మేళనం గుంతకల్లు పట్టణంలోని అంబేద్కర్ నగర్ ఎస్సీ కమ్యూనిటి హాల్ నందు నిర్వహించడ6 జరుగుతుంది. నియోజకవర్గంలోని ప్రతి మాదిగ సోదరి సోదరులు మాదిగ మహా సమ్మేళనానికి అందరూ వచ్చి మాదిగల ఐక్యతను చాటుకుందాం మాదిగల సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి చర్చించు కోవడానికి ఈలాంటి సమ్మేళనా లు చాలా అవసరం ప్రతి ఒక్క మాదిగ ఈ సమ్మేళన కార్యక్ర మం నకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు జిఎం అరుణ్ కుమార్,ఎన్.రవికుమార్, ఆర్డీఎస్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ బండారి సురేంద్ర బాబు, నియోజకవర్గం ఇంచార్జి దాసరిరవికుమార్, యూత్ నాయకులు కుమార్, ఎం. కళ్యాణ్ కుమార్, మల్లిఖార్జున ఎస్సీ ఎస్టీ సంరక్షణ సమితి నాయకులు నరసప్ప,కిష్టప్ప,రామచంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకులు సంపత్ కుమార్,ఎర్రిస్వామి, లాలెప్ప,శ్రీనివాసులు,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పరిరక్షణపై పోస్టర్స్ ఆవిష్కరణ

– : ఈనెల 19, 20తేదీల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్, స్టాల్స్ ఏర్పాటు పోటీలు

– : ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి




**అనంతపురం, డిసెంబరు 11: (ప్రజా జ్యోతి ప్రతినిధి):** – ఎపిఎస్ పిడిసిఎల్ పరిధిలో ఇంధన పరిరక్షణ వారోత్సవాల నేపథ్యంలో ఆ సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం తిరుపతిలో పోస్టర్లను ఆవిష్కరించారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఈనెల 14 నుంచి 20వతేదీ వరకు ఇంధన పరిరక్షణ వారోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా తిరుపతిలో ఈనెల 19, 20 తేదీల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేస్తామని, ఈ ఎగ్జిబిషన్ లో విద్యార్థులకు ఇంధన పరిరక్షణ – అవశ్యకత అంశంపై స్టాల్స్ ఏర్పాటు పోటీలను నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వతరగతి చదివే విద్యార్థులకు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. ఇంధన పరిరక్షణఅంశంపై సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో విద్యార్థులకు వక్తృత్వపు, క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నారని, ఈ పోటీల్లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 17వతేదీన తిరుపతి నుంచి ఆన్లైన్ ద్వారా ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, విజేతలకు ఈనెల 20వతేదీన బహుమతుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్ %డ% హెచ్ఆర్ డి) కే. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, ఎం. ఉమాపతి, జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రశేఖర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయప్రకాష్, ఎన్జీవో సంస్థ ప్రతినిధి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

### – పెన్నం సుధాకర్



**ఆళ్లగడ్డ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డలో ఎస్సీ ఎస్టీ మైనార్టీల నిరుద్యోగ యువతకు 18 సంవత్సరాల నుండి 23 సంవత్సరాల వయస్సు గల వారు ప్రస్తుతము వెలుబడిన 25 వేల 487 ఉద్యోగాలకు (సెంట్రల్ గవర్నమెంట్ ) స్టాఫ్ సెలక్షన్ కమిషన్ఉద్యోగాలకు శిక్షణ నిమిత్తం ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నం సుధాకర్ గారు నాదెండ్ల కరుణాకర్ విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ గ్రామీణ ప్రాంతాలలో 10 వ తరగతి ఇంటర్ చదువులు పూర్తిచేసుకుని 18 సంవత్సరాల నిండిన 23 సంవత్సరాల లోపు యువతి యువకులకు ఉచితముగా శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు ఎస్వీఎన్ హరి ప్రసాద్, కోచ్ డిపి సుబ్బారాయుడు వారి ఇరువురు నిరుద్యోగ యువత కోసం ఉద్యోగం సాధించే విధంగా శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పెన్నం సుధాకర్ అన్నారు . ఈ సందర్భంగా ఆర్ ఆర్ అకాడమీ కోచ్ సుబ్బా రాయుడు మాట్లాడుతూ ఈ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేవారు ఈనెల ఒకటవ తేదీ నుండి డిసెంబర్ 31 తేదీ వరకు గడువు ఉంది అని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ యువతీ యువకు లు ఆన్లైన్లో అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు చేసుకునేవారు ఆర్ ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బ రాయుడు,, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్, నాదెండ్ల కరుణాకర్ గుర్రం సామేల్ నోదెల రమేష్ బండి విజయ్ కుమార్ పల్లేలి ఓబులేష్ ,,మాలల సంక్షేమ అభి వృద్ధి కొరకు నిరంతరము శ్రమించే పెన్నం సుధాకర్ వర్గం మొబైల్ నంబర్స్ కు 9966869159, 8340848830ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను పారదర్శకంగా పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.




**డిసెంబర్ 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వెజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని నెల్లూరు, కందుకూరు, ఆత్మకూరు, కావలి డివిజన్లవారీగా నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్, ఎస్పీ కూలంకషంగా చర్చించారు. ప్రతి కేసు వివరాలను ఆయా డివిజన్ల డిఎస్పీలతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసు నమోదైన వెంటనే ప్రాథమికంగా విచారణ చేపట్టి, చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. న్యాయపరంగా సహాయం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు సెప్టెంబరులో 147 కేసుల్లో రూ. 1.74 కోట్లు, నవంబర్‌లో 48 కేసులకు రూ. 36.75 లక్షలు నష్టపరిహారంగా చెల్లించినట్లు చెప్పారు. ఇంకా 65 కేసులకు రూ. 94లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే ఈ నగదు కూడా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఎస్పీ డాక్టర్ అజితా వెజండ్ల మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులను రాజకీయాలు, పార్టీలకతీతంగా పారదర్శకంగా నమోదు చేస్తున్నామని చెప్పా రు. ఎటువంటి అక్రమ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు అన్ని స్టేషన్ల పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కేసుల విచారణలో వేగం పెంచినట్లు చెప్పారు. బాధితులందరికీ సత్వర న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రతి కేసును పవర్‌పాయింట్ ప్రజం టేషన్ ద్వారా వివరించిన తీరు బాగుందని, ఇదేవిధంగా ఎప్పు డూ నిర్వహించాలని కోరారు. అన్ని కమిటీల కంటే డివిఎంసి కమిటీ చాలా కీలకమైనదని, ఈ సమావేశానికి అన్ని మండలాల తహశీల్దార్లు, స్టేషన్‌హౌస్ ఆఫీసర్లు కూడా హాజరయ్యేలా చూడాలని కలెక్టర్, ఎస్పీని కోరారు. మండలాల వారీగా సామాజిక భవనాల కోసం కేటాయించిన స్థలాలు, భవనాల మరమ్మతుల వివరాలను సేకరించి, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలోని పలు సమస్యలపై ప్రస్తావించారు. కేసుల విచారణ వేగవంతం, బాధితులకు నష్టపరిహారం, ఎస్సీ ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. చాలా కేసులు సంవత్సరాల తరబడి పెండిరగ్‌లో వున్నాయని, వెంటనే విచారణ వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సభ్యులు సూచించిన అన్ని సమస్యలపై కలెక్టర్, ఎస్పీ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు వంశీకృష్ణ, పావని, డిఎస్పీలు శ్రీనివాసరావు, వేణుగోపాల్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మురళీ,గంధళ్ల శ్రీరాములు, ప్రభాకర్, యేసేబు డి, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి



**డిసెంబర్ 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. జిల్లా పరిపాలనలో పారదర్శకత, సమన్వయం, బాధ్యతా నిబద్ధత పెంపు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్సీ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో ఎమ్మెల్సీ బల్లి చేసిన ముఖ్య సూచనలు :

జిల్లాలోని అన్ని శాఖల ప్రధాన అధికారులు డీవీఎంసీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ గారిని ఎమ్మెల్సీ గారు కోరారు. హెడ్‌క్వార్టర్స్ గైర్హాజరు వల్ల సమస్యల పరిష్కారం ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. వచ్చే సమావేశాల నుంచి అన్ని మండలాల తహసీల్దార్లుఅన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు ఆన్లైన్ ద్వారా సమావేశానికి తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలుతీసుకోవాలని కలెక్టర్‌కు ఎమ్మెల్సీ గారు సూచించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఉన్న అంబేద్కర్ భవనాల ప్రస్తుత పరిస్థితి,కొత్త భవనాల కోసం కేటాయించిన స్థలాల వివరాలు సోషల్ వెల్ఫేర్ శాఖ తక్షణం సమర్పించాలని ఎమ్మెల్సీ గారు కోరారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో పాడుబడిపోయిన,ప్రమాదకర స్థితిలో ఉన్న భవ నాలను తక్షణమే కూల్చివేయడానికి డెమోలిషన్ అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ను ఎమ్మెల్సీ గారు కోరారు. జిల్లా శాంతి భద్రత వ్యవస్థ బలోపేతం కోసం డీఎస్పీలు మరియు పబ్లిక్ ప్రాసి క్యూటర్ తప్పనిసరిగా నెలకు ఒకసారి సమావేశం కావాలి అని ఎమ్మెల్సీ సూచించారు. డీవీఎంసీ సభ్యులు ప్రతి వారం ఒక సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించిఅక్కడి వసతులు, భద్రత, విద్యార్థుల సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్సీ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ హిమాన్షు శుక్లా గారు, జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల గారు,జాయింట్ కలెక్టర్ గారు, డిఆర్వో గారు,సోషల్ వెల్ఫేర్ డిడి గారు,జిల్లాకు సంబం ధించిన ఆర్డీవోలు మరియు డీఎస్పీలు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'దళితులకు రోగాలు రావా'

– పొల్లిగారిపల్లి దళితవాడలో మురుగునీరు విడుదల చేసే ప్రయత్నం ..ప్రజల ఆవేదన



**చింతకొమ్మ దిన్నె (ప్రజాజ్యోతి) :** చింతకొమ్మదిన్నె మండలం పొల్లిగారిపల్లి దళితవాడలో డ్రైనేజీ పనులు స్థానికులకు కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. ఇటీవల గ్రామానికి మురుగు కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఇంతవరకు బాగానే ఉన్న ఆ కాలువ ద్వారా ప్రవహించే మురుగునీరు ఎక్కడ కలపాలన్న విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. డ్రైనేజీ నీటిని దళితవాడవైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సమాచారం గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. "మా ఊరిలోకి మురుగు నీరు వదిలితే దానివల్ల ఎదురయ్యే సమస్యలు దారుణంగా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా మేమెందుకు ఆ మురుగు ను భరించాలి సార్?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పల్లెలో పారిశుద్ధ్య సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ కాలనీలోకి మురుగునీరు వస్తే, అక్కడి పిల్లా పెద్దల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా, ఇప్పటికే వేసిన డ్రైనేజీ కాలువకు పైపులు వేయక పోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వారు అంటున్నారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని మురుగునీటి వ్యవస్థను దళితవాడకు కాకుండా సరైన అవుట్‌లెట్‌కి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేదంటే జిల్లా ఉన్నతాధికారులను కలుస్తామని వారు స్పష్టంచేస్తున్నారు.



# విద్యార్ధులలో నైతికత, క్రమశిక్షన, సమాజం పట్ల గౌరవం పెంపోదించే విధముగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు ప్రవచానాలు ఎంతో ఉపయోగ పడతాయని

, జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు.

**డిసెంబర్ 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**పాటశాల విద్యాశాఖ ఆద్వర్యములో స్థానిక కస్తురిభా కళా క్షేత్రములో విలువల విద్యా సదస్సు పై ప్రభుత్వ సలహా దారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు చే ప్రవచనం నిర్వహించారు. సరస్వతి విగ్రహానికి పూలమాలు వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధనా గీతం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాటశాల విద్యా శాఖల అభివురుద్ధికి తగు సూచనలు, సలాహాలు కొరకై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారి సేవలు వినివినియోగానికై వారిని ప్రభుత్వ సలహా దారునిగా నియమించినదని తెలిపారు. భారతీయ సనాతన ధర్మాలతోపాటు, తల్లి తంద్రు లు, గురువుల పట్ల మరియు నైతిక విలువలు తెలియచేసి విద్యార్ధులలో అవగాహన అవసరం అన్నారు. ప్రభుత్వ సలహా దారునిగా ఆయన ఆలోచనలు, అనుభవాలు ఎంతో ఉపయోకరమని తెలిపారు .వారి ప్రవచనాలు జీవన మార్గ దర్శకమని ,సమాజ మార్పునునకు ఉపయోగపడతాయని అన్నారు. జానం మార్గాన్ని, విలువలు గమ్యానికి చేరుస్తాయని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యా వేత్తలు విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. యస్.సి.ఈ.ఆర్.టి , డైరెక్టర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విలువలు, విద్యా సదస్సు కర్త ,కర్మ ప్రవచన వాచస్పతి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు అని హృదయ పూర్వక పాదాభి వందనాలు తెలిపారు. వారి ప్రవ చనాలు నెల్లూరులో నిర్వచించు కోవడం గొప్ప విషయ మని పరోక్షంగా వారి ప్రవచనాలు వినడమే అని నేడు ప్రత్యక్షంగా వి న డం సంతోషదాయకం అన్నారు. విలువలతో కూడిన విద్యనూ అందింహడం కోసం వారిని ప్రభుత్వం సలహా దారునిగా ని యమించినదని కొనియాడారు. వారు 1958 వ సంవ త్సరములోతంద్రి సుందర శివ రావు, సుసీలమ్మకు జన్మిం చారు.వారు 42 రోజులలో రామాయణం, భాగవతం , 30 రోజులలో శివ పురాణం



పూర్తీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ యఫ్.సి.ఐ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందా రన్నారు. వారు ప్రవచానలు ఉచితముగా చేస్తారన్నారు. అంతే కాకుండా సాప్ లో రాయబారిగా ఉన్నారని, ధర్మ నిబద్ధ తని లువెత్తు రూపం అని కొనియాడారు. అనంతరం చాగంటి కోటేశ్వర రావు విలువలు విద్యా సదస్సు పై సుమారుగా 45 నిముషాల పాటు పిల్లలను, ఉపాధ్యా యు లను, పిల్లల తల్లి తంద్రులను ఉద్దేశించి ప్రవచించించి అంద రిని అలరించారు. కార్యక్రమ అనంతరం పలువురు విద్యార్ధిని విద్యార్దులు నవ్యశ్రీ, సందీప్,మేఘన, ఆస్మిన్, ధనలక్ష్మి మరియు నిఖిల్ అడిగిన ప్రశ్నలకు పిల్లలకు అర్ధమయ్యేలా వివరముగా వివరించారు. తదుపరి శ్రీ చాగంటి కోటేశ్వర రావును సము చిత రీతిలో సత్కరించారు. జిల్లా విద్యా శాఖాధికారి వందన స మర్పణ చేసారు.ఈ కార్యక్రమములో విద్యా శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలాకులు లింగేశ్వర రెడ్డి,విధ్యాసాఖా దికారు లు,విద్యార్ధి నీవిద్యార్ధులుఉపాధ్యాయులుతదితరులుపాల్గొ న్నారు.

# ధాన్యం కొనుగోలులో కూటమి ప్రభుత్వం విఫలం

- మధ్యవర్తుల దోపిడీ తో రైతులు దగా
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారుల ఆధిపత్యం
- మిల్లర్ల నుండి లారీ బియ్యంకి లంచం మూటకట్టాల్సిన పరిస్థితి
- గ్రీవెన్స్ లో కలెక్టర్ కి పిర్యాదు చేసిన లేని చర్యలు
- కేంద్రంలో అబ్బాయి ,రాష్ట్రంలో బాబాయి ప్రజలతో ఆడుకుంటున్నారు
- దేశంలో అక్కడ అబ్బాయి ఎయిర్ పోర్టుకి ,ఇక్కడ బాబాయి ఆఫీసులకు తాళాలు వేసి అధికారం చెలాయిస్తున్నారు
- రెండు మంత్రి పదవులు ఇస్తే జిల్లాకి ఏమి అభివృద్ధి చేస్తున్నారు ?
- జిల్లాలో ఇంత జరుగుతున్న కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఏం చేస్తున్నారు
- ప్రజల తరుపున ప్రశ్నించాల్సిన భాధ్యత ప్రతిపక్ష నాయకులదే
- మధ్యవర్తుల దోపిడీపై ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలి
- ధాన్యం కొనుగోలు పారదర్శకంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- మాజీ స్పీకర్, వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం





**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** ధాన్యం కొనుగోలు విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యాన్ని చవిచూస్తోందని,రైతులు తీవ్రమైన దగా పాలవుతున్నారని మాజీ స్పీకర్,వైసీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ,శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆమదాలవలసలోని తన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహిఒచిన ఆయన,ప్రస్తుత ధాన్యం కొనుగోలు విధానంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అయన ఎండగట్టారు.ప్రభుత్వం నుండి స్పష్టమైన కొనుగోలు విధానం లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు.పంట చేతికి వచ్చాకా రైతులకు ప్రభుత్వం ఏ సహాయమూ చేయడం లేదన్నారు.స్పష్టమైన పాలసీ లేకపోవడం రైతులను దోపిడీకి గురిచేస్తోందన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మధ్యవర్తులు,దళారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నారని సీతారాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎక్కడ చూసినా బరువు కోతలు,తేమ పేరుతో మోసాలు%ొ% ప్రభుత్వం చూస్తూ మౌనంగా ఉందని ఆయన మండిపడ్డారు.సొసైటీల నుండి మిల్లుల వరకు అన్ని దశల్లో రైతులకు న్యాయం జరగకపోవడం, పంట నాణ్యత ఎంత బాగున్నా ధరలో అయాచిత కోతలు విధించడం వలన రైతులు భారీ నష్టం చవిచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వం వెంటనే ప్రత్యక్ష చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత.కానీ ప్రభుత్వం తిరస్కరిస్తే,రైతుల పక్షాన తామే పోరాటం చేస్తామని సీతారాం హెచ్చరించారు.ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన పాలసీ ప్రకటించాలని,మధ్యవర్తుల దోపిడీపై ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని తమ్. మద్దతు ధరను రక్షించే విధంగా మిల్లుల కార్యకలాపాలను పర్యవేక్షించాలని కోరారు.

**జిల్లాలో ధాన్యం కొనుగోలులో అక్రమాలు వెలుగులోకి**

జిల్లాలో ధాన్యం కొనుగోలు వ్యవస్థ పూర్తిగా అవినీతి పాలు అయిందని, మిల్లర్లు,సంబంధిత అధికారులు,మిల్లర్ల యూనియన్ ప్రతినిధులు కలసి రైతును బహిరంగంగా దోచుకుంటున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మండిపడ్డారు.ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతుల నుండి 3 నుంచి,4 కిలోల వరకు అదనంగా తీసుకుం టున్నారని అన్ని వైపుల నుంచి ఫిర్యాదులు వస్తున్నా,సివిల్ సప్లై శాఖ మాత్రం చేతులు ముడుచుకుని కూర్చుందని ఎద్దేవా చేశారు.ఒక్కో బియ్యం లారీపై సివిల్ సప్లై అధికారులు 2,500 రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడం చాలా బాధాకరమని,ఈ డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళ్లాయో నిగ్గు తేల్చాలని కోరారు. ఎవరి అనుమతితో వసూలు చేస్తున్నారని తమ్మినేని ప్రశ్నించారు.ఇది నేరుగా రైతులపై భారం పడే అక్రమ వసూళ్లేనని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని గోడౌన్స్ అన్నీ ఎ.ఎస్ డబ్ల్యు సి ద్వారా అద్దెకు తీసుకున్నప్పటికీ, నిర్వహణ బాధ్యత పూర్తిగా ఓనర్లకే అప్పగించడం,వారు ఒక్కో బియ్యం లారీపై 400 రూపాయలు వసూలు చేయడం వ్యవస్థలో అక్రమాలు ఎంత లోతుగా ఉన్నాయో చెప్పక చెబుతుందని మాజీ స్పీకర్ వ్యాఖ్యానించారు.ధాన్యం రైస్ మిల్లులకు తరలించేటప్పుడు ట్రాన్స్‌పోర్టర్లు 10 రూపాయల 'లంచం' తీసుకుని మిల్లర్లకు సేవలు అందిస్తున్నారంటే వ్యవస్థ పూర్తిగా కుప్పకూలి పోయిందని ఆయన విమర్శించారు.మిల్లులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులపై 10 శాతం పన్ను ముసుగులో మంత్రి సోదరులు,వారి అనుచరులు,అసోసియేషన్ పేరుతో 8 కోట్ల రూపాయలు వసూలు చేసేరనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.అధికార దుర్వినియోగం లేకుండా ఒక రూపాయి కూడా కదలని పాలనగా మారిందని ధ్వజమెత్తారు.రైతు శ్రమను కాపాడాల్సిన వారితో కలిసి దోపిడీ చేస్తున్న వ్యవస్థను తక్షణమే కూలదోసే బాధ్యత జిల్లా కలెక్టర్‌దేనని ,కానీ ఇప్పటివరకు కలెక్టర్ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు.జెసి స్థాయిలో కూడా సమస్యలను నిదానంగా తీసుకోవడం,ఫిర్యాదులను పట్టిం చుకోకపోవడం వల్లే ఇటువంటి అవినీతి విలయ తాండవం చేస్తుందని తమ్మినేని ఆరోపించారు.జిల్లాలో ఇప్పటికే 30 గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు అవినీతి,అధిక భారం,లైసెన్స్ సమస్యలతో మూతపడిన పరిస్థితిలో,ఇదే విధంగా కొనసాగితే రైస్ మిల్లులు మూసుకునే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు.

**జిల్లాలో బాబాయి, దేశంలో అబ్బాయి పాలనపై తమ్మినేని పరోక్ష వ్యంగ్యం**

జిల్లాలో యంత్రాంగంపై రాజకీయ ప్రభావం పెరిగిపోతూ,అధికార కార్యాలయాలకు కూడా తాళాలు వేసే పరిస్థితి నెలకొన్నదని వైసీపీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు.జిల్లా వ్యవహారాలు పూర్తిగా జిల్లాకు చెందిన మంత్రి ఆధీనంలో నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. జిల్లాలో బాబాయి కుమ్మేస్తే,దేశంలో అన్ని ఎయిర్‌పోర్టుకు తాళాలు వేసి అబ్బాయి చెలాయిస్తున్నారని తమ్మినేని ఎండగట్టారు. స్థానిక పరిపాలన నుంచి కేంద్ర స్థాయి వరకు ఒకే కుటుంబం అధికారాన్ని తమ మనుగడకు వాడుకుంటోందని ఆయన ఆరోపించారు. టెక్కలి నియోజకవర్గంలో నియోజకవర్గ సమన్వయ కర్త పేరాడ తిలక్ ఎంత అని ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తారని మిగతా ప్రతిపక్ష నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల తరుపున ప్రశ్నించాల్సిన భాధ్యత ప్రతిపక్ష నాయకులదేనని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఎస్ఐ క్రాంతి కుమార్.

**డిసెంబర్..11(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో పోలవరం డి.ఎస్.పి ఆదేశాల మేరకు ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ రౌడీషీటర్లను గురువారం ఈరోజు పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి ఎటువంటి అసంఘిక కార్యక్రమాలు లేదా క్రిమినల్ కేసులలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వారి సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేసి ఎమ్మార్వో కోర్టులో ప్రొడ్యూస్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ రౌడీ షీటర్లను మంచి ప్రవర్తనతో ఉంటే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని, దానితోపాటు సమాజంలో గుర్తింపు ఉంటుందని ఆయన చెప్పడం జరిగింది.



## రాయచోటి నియోజకవర్గం లో హిందూ ముస్లింల ఐక్యతకు హిందూ ముస్లిం సహోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్

జిల్లా ఎస్పీ ధీరజ్ సార్ గారిని ఘనంగా సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా మరియు అయ్యప్ప స్వాములు మరియు ముస్లిం సహోదరులు



**రాయచోటి డిసెంబర్ 11 ప్రజా జ్యోతి :** జిల్లా ఎస్పీ ధీరజ్ సార్ ఆదేశాలతో ముస్లిం సహోదరులు మరియు అయ్యప్ప స్వాములను ఎస్పీ కార్యాలయంలో ఐక్యత సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.5/12/25 వ తేదీన జరిగిన అయ్యప్ప స్వాముల ర్యాలీలో హిందూ ముస్లిం సహోదరులు ఎంతో సోదర భావంతో ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని హిందూ ముస్లింలు ఒక్కటే ఎవరి మనోభావాలు దెబ్బతీయకూడదు అందరూ కలిసిమెలిసి ఉండాలని రాయచోటి హిందూ ముస్లిం సోదరులు ఐక్యతతో అయ్యప్ప స్వాముల ర్యాలీలో స్వాములకు ముస్లిం సహోదరులు జ్యూస్ ప్యాకెట్లు అరటి పండ్లు ఇచ్చి ఐకమత్యాన్ని చాటినందుకు రాయచోటి నియోజకవర్గం లో ఉన్న హిందూ ముస్లిం సహోదరులకు ప్రత్యేకంగా అందరికీ జిల్లా ఎస్పీ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేశారు ఎప్పుడు అందరూ కలిసిమెలిసి ఉండాలని దీనివల్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ గారికి అయ్యప్ప స్వాములు మరియు ముస్లిం మత పెద్దలు అందరూ ఘనంగా సత్కరించడం జరిగింది మరియు ఎస్పీ ఇరుపక్కల స్వాములకు మరియు మత పెద్దలకు ఇరువురికి సత్కరించడం జరిగింది. అయ్యప్ప స్వాములు మరియు ముస్లిం మత పెద్దలు జిల్లా ఎస్పీ ధీరజ్ సార్ గారికి మరియు రాయచోటి అర్బన్ సిఐ చలపతి గారికి ఎస్సై జహీర్ గారికి పోలీస్ సిబ్బందికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి గారికి కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అర్చన స్కూల్ కరస్పాండెంట్ మదన్మోహన్ రెడ్డి మరియు ప్రతిభా స్కూల్ అధినేత గంగిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి అయ్యప్ప స్వాముల చారిటబుల్ అధ్యక్షులు నాగిరెడ్డి మరియు గురుస్వామి అయ్యప్ప స్వాములు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరపాలక సంస్థ కమిషనర్ పర్యటన

కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి ఈస్ట్ మరియు నార్త్ జోన్లలో పర్యటన నిర్వహించారు.



ఈస్ట్ జోన్‌లోని మసాపేట ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్, పారిశుద్ధ్య కార్మికుల హాజరు మరియు పని తీరును పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి ప్రతిరోజూ చెత్తను సకాలంలో తొలగిస్తున్నారా, కాలువలు శుభ్రం చేస్తున్నారా అనే అంశాలను తెలుసుకున్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా వార్డును పూర్తిగా శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర్కర్ల పని సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కూడా సూచించారు.తదుపరి కమిషనర్ 37వ డివిజన్‌ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న శానిటేషన్ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, వర్కర్ల పని సమయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ఎ డి సి, ఎస్ ఐ శానిటేషన్ సెక్రటరీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్య ప్రభను మర్యాద పూర్వకంగా కలిసిన.

కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నాగ శేషు కుమారి




**కాకినాడ జిల్లా డిసెంబర్ 11:( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** రాష్ట్ర కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు ఎన్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ను రాష్ట్ర కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మహిళా ఉపాధ్యక్షురాలు కొట్టేటి నాగ శేషు కుమారి ప్రత్తిపాడులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి బొకే అందించారు. ఈ సందర్భంగా నాగ శేషు కుమారి మాట్లాడుతూ వినియోగదారులు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని చైతన్యం చేయడం వల్ల వినియోగ దారులు నష్టపోకుండా ఉండేలా చూస్తున్నామని తెలిపారు అధికారులు ఫోరం సభ్యులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మానవ హక్కుల ఉల్లంఘనలు తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ వినియోగదారులు ఎక్కడా మోసపోకుండా చూసుకోవాలని తెలియజేశారు. సమస్యలపై సంప్రదిస్తే విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగిన యెడల ఆధారాలతో పిర్యాదు చేయాలని సూచించారు.

## అన్న క్యాంటీన్ ను సందర్శించిన భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య :** రాష్ట్రంలోని పేద ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ పథకాన్ని నిర్వహిస్తున్నారని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చదిపిరాల్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న అన్న క్యాంటీన్ సందర్శించి అక్కడ ప్రజలతో కలిసి భూపేష్ రెడ్డి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం అన్న క్యాంటీన్ లో భోజనం వసతులు ఎలా ఉన్నాయని ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన భోజనం అందించడం కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, కూటమి నాయకులు నవనీశ్వర్ రెడ్డి రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాసులు, చిన్న, నవీన్, మార్కెట్ యార్ వైస్ చైర్మన్ మల్లికార్జున, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో గౌరి దేవి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ,గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర





**కాకినాడ జిల్లా డిసెంబర్ 11 :( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ గౌరీ దేవి అమ్మవారి ఉత్సవాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మరియు డైరెక్టర్లు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ 78 ఏళ్లుగా నిర్వహిస్తున్న గౌరీదేవి జాతర మహోత్సవాలు నిజంగా గొప్ప సంప్రదాయమన్నారు.60 రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని ,అమ్మవారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు.గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మాట్లాడుతూ గౌరీ దేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌరీ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్,ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు,యువ నాయకులు బుద్ధ కృష్ణబాబు,వేగి వీర ప్రభాకర్,కమిటీ సభ్యులు వేగి నగేష్,బుద్ధ ఈశ్వరరావు,కోడెల శివన్నారాయణ,మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,సూతి వీరప్రభాకర్,గవర కార్పొరేషన్ డైరెక్టర్లు వేగి పరమేష్,మళ్ళ గణేష్,ఆళ్ల మంగరాజు,భీమరశెట్టి శ్రీనివాస్, మళ్ళ రవి కుమార్ మరియు విల్లూరి హరికృష్ణ మరియు రాష్ట్ర బీసీ గవర సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాపేటి సంతోష్ తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## గుర్తింపు బాధ్యతను మరింతగా పెంచుతుంది




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి న్యూస్ :** సమాజంలోని ఏ రంగంలో పనిచేస్తున్నా కర్తవ్యనిర్వహణలో నిబద్ధత, బాధ్యత, సేవాబావాలు ఉంటే మాత్రమే నిజమైన గుర్తింపు లభిస్తుందని, అలాంటి గుర్తింపుతో వచ్చే పురస్కారాలు ఇంకా పెద్ద బాధ్యతను మోపుతాయని వక్తలు అభిప్రాయపడ్డారు.అజాద్ నగర్‌కు చెందిన ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ మునీమ్ గారు జీవన సఫల్య పురస్కారం పొందిన సందర్భంగా యూ.టి.ఎఫ్ భవన్‌లో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజు ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీ రాజు మాట్లాడుతూ“విద్యాభివృద్ధికి విశేష సేవలు చేసిన వారికి లభించే జీవన సఫల్య పురస్కారం గొప్ప గౌరవ ప్రతీక. మునీమ్ గారి సేవలు ఉపాధ్యాయులకు ఆదర్శం” అని అన్నారు.వక్తలు పేర్కొన్న మేరకు మునీమ్ తన సేవా కాలంలో పాఠశాలను అప్‌గ్రేడ్ చేసి హైస్కూల్ స్థాయికి తీసుకురావడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల సంఖ్య పెంపొందించడం వంటి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలు చిరస్మరణీయమని వారు అభిప్రాయపడ్డారు.యూ.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పలం మహేష్ బాబు మాట్లాడుతూ“మునీమ్ గారు విద్యా విధానాల అమల్లో అంకితభావంతో పని చేశార

## 13న శ్రీనివాస కళ్యాణం



**డిసెంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం పర్యవేక్షణలో గోవిందమాల భక్తబృందం ఆధ్వర్యంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం నిర్వహించనున్నట్లు గోవిందమాల దీక్షదారులు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వజనుల సుభిక్షార్థం, లోకకళ్యాణం, పురప్రజలు, భక్తులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ కళ్యాణోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. గతంలో 2022లో శ్రీవారి కళ్యాణోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. శనివారం ఉదయం 9 గంటలకు స్వామివారు పట్టణానికి చేరుకుంటారని ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు నుంచి మంగళవాయిద్యాలు, చక్కభజన, కోలాటం, కళాబృందాల ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర మున్సిపల్ హైస్కూల్ వరకు జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటలలోపు శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం టీటీడీ వేదపండితులు, అర్చక స్వాముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. అలాగే టీటీడీ కళాకారులతో అన్నమాచార్య కీర్తనల ఆలాపన ఉంటుందని తెలిపారు. కళ్యాణోత్సవం అనంతరం 10వేల మంది పైగా భక్తులకు అన్నప్రసాద వినియోగం ఉంటుందని ఇందుకోసం 20 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించాలని గోవిందమాల దీక్షదారులు కోరారు.

# పెద్దిపాలెంలో అగ్ని ప్రమాద బాధితులకు అండగా ముదునూరి

## నాలుగు కుటుంబాలకు రూ.35 వేలు ఆర్థిక సాయం







**కాకినాడ జిల్లా డిసెంబర్ 11 :( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు పరామర్శించారు.స్థానిక నాయకులు సమక్షంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన రాళ్ళ అప్పారావు,రాళ్ళ రాజు ,రాళ్ళ ఆనందరావు కుటుంబాలను పరామర్శించి విచారం వ్యక్తం చేసారు.బాధిత నిరాశ్రయ కుటుంబాలకు రూ. 10 వేలు చొప్పున రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించారు.పాక్షికంగా దెబ్బతిన్న కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ముదునూరి మురళీ కృష్ణంరాజు మీడియాతో మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని,కనీసం సహాయం అందించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితులకు పక్కా గృహాలు నిర్మించి తగు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మేకా చంటిబాబు,విత్తనాల నాగేశ్వరరావు,దేవ లక్ష్మణ్,తుట్టా జమిందార్,దేవ రాము,కొల్లు బోయిన ఏసుబాబు, ధర్మవరం ఎంపీటీసీ నాని పల్లి చంటి తదితరులు పాల్గొన్నారు..

# మిల్లెట్లు పై శిక్షణా కార్యక్రమం మరియు ప్రత్తి రైతుల కిసాన్ మేళా కార్యక్రమం





**– కెవికె, బనవాసి కే రాఘవేంద్ర చౌదరి**

ఎమ్మిగనూరు డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):మండల పరిది లో కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె) బనవాసి మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలెట్స్ రీసెర్చ్ (%××వీ=%) ఆధ్వర్యంలో %ాజుభ్రా% కంపోనెంట్లో భాగంగా మిల్లెట్లు పై శిక్షణ కార్యక్రమం మరియు అధిక సాంద్రత పద్ధతి ప్రత్తి రైతుల కిసాన్ మేళా విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె. రాఘవేంద్ర చౌదరి, కెవికె బనవాసి కార్యక్రమ సమన్వయకర్త, యస్.ఎమ్ డి. ఖాద్రి , వ్యవసాయ సహాయ సంచాలకులు, ఎమ్మిగనూరు, శివశంకర్, మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగ నూరు , శ్రీవాణి, ఐఐఎమ్ఆర్ సిబ్బంది జె. అనుష మరియు కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.శ్రీవాణి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉన్న తోటకృషి పథకాలను వివరిం చి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచి ంచారు. వ్యవసాయ అధికారి శివశంకర్ డ్రిప్ సాగు పథకా లను గురించి వివరించారు డ్రిప్ సాగు ద్వారా రైతులకు నీటి వినియోగ తగ్గుతుందని అలాగే పంట దిగుబడి 30 శాతం వరకు పెరగటంతో వటు అనేక లాభాలు ఉన్నాయి అని తెలిపారు. కెవికె శాస్త్రవేత్తలు తమ తమ విభాగ పరిజ్ఞానం పంచుకొని రైతులకు అభివృద్ధికరమైన పంట సాగు విధానాలను తెలియజేశారు. డా. కె . రాఘవేంద్ర చౌదరి పంటల సాగులో వివిధ అంశాల పై రైతులను అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమం మిల్లెట్ల మరియు ప్రత్తి సాగులో ఆధునిక సాంకేతికతలను రైతులకు పరిచయం చేయడం ద్వారా పంటల దిగుబడిని మరియు స్థిరస్థాయిని మెరుగుపర్చేందుకు మద్దతు అందించిందిని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు కేవీకే సిబంది పాల్గొన్నారు..

## 24 కేజీలు కమర్షియల్ క్వాంటిటీ గంజాయి స్వాధీనం.

**-గంజాయి తరలిస్తున్న 7 గురు వ్యక్తుల అరెస్టు**
**-మూడు మోటార్ సైకిళ్లు నాలుగు సెల్ ఫోన్లు సీజ్.**
**-మీడియా సమావేశంలో పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు.**






**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి :** అక్రమంగా తరలిస్తున్న 24 కేజీల 690 గ్రాముల గంజా యిని స్వాధీనం చేసుకుని, 7 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, మూడు మోటార్ సైకిళ్లు,నాలుగు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలపై, పెదాపురం డీఎస్పీ శ్రీహరి రాజు పర్యవేక్షణలో కిర్లంపూడి ఎస్ ఐ కు విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్సై, జి సతీష్ బృందం, సీఐ వై.ఆర్.కె మార్గదర్శకత్వంలో, ఈగల్ టీమ్ సహకారంతో బూరుగుపూడి శివారులోని ఎన్‌హెచ్%-%16 పై మెరుపు దాడి జరిపి అక్రమ గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయడమే కాకుండా,ఈ దాడిలో 7 గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 24.690 కిలోలు కమర్షియల్ క్వాంటిటీ గంజాయి, మూడు బైక్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 13.29 లక్షలు ఉంటుందని తెలిపారు. విశాఖ ఏజెన్సీ నుంచి పెద్దాపురం వైపు తరలిస్తుండగా పాడేరు హుకుంపేటకు చెందిన నకుల్ సింగ్,పెద్దాపురంకు చెందిన జంపా దుర్గాప్రసాద్, పంచదార స్వామి, వనపర్తి రాజేష్, సప్ప అశోక్, లంక కళ్యాణ్ రామ్, గొంపు అప్పారావులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.ప్రధాన నిందితుడు నకుల్ సింగ్‌పై గతంలో ఎన్‌డిపిఎస్ కేసులు, సప్ప అశోక్‌పై హత్య కేసు ఉండటం గమనార్హమని తెలిపారు. క్రైమ్ నెంబరు 210/2025 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు తెలిపారు.విధి నిర్వహణలో అంకిత భావంతో ఎంతో చాకచక్యంగా గంజాయి ముటాను పట్టుకున్న కిర్లంపూడి ఎస్సై సతీష్ బృందం,జగ్గంపేట సిఐ, వై. ఆర్.కె. శ్రీనివాస్, ఈగల్ టీమ్ సభ్యులను జిల్లా ఎస్ పి ప్రత్యేకంగా అభినందించినట్లు డి.ఎస్.పి,శ్రీహరిరాజు తెలిపారు

## జి.కొండూరు లో తెలుగుదేశం గ్రామ పార్టీ సమావేశం...!!





**జి.కొండూరు:( డిసెంబర్ 11, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో గ్రామ తెలుగుదేశం పార్టీ, సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నే తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ..... గ్రామ పార్టీ సమావేశ ముఖ్య ఎజెండా ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించిన వంటి మిగిలి ఉన్న పనులు గురించి అలాగే గ్రామంలో పలు సమస్యలు గురించి ఈ రెండు ఎజెండాల మీద గ్రామ పార్టీ పెద్దలు, అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు , రాబోయే రోజుల్లో గ్రామంలోని సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో,ఎన్టీఆర్ విగ్రహాన్ని సంబంధించినటువంటి మిగిలిన పనులను ఎలా ముందుకు తీసుకువెళ్లాలో అని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు , పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు అని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్ తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్ పదవి టీడీపీ కైవసం.

## నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎంపికైన తలారి.గౌతమి, సోమశేఖర్.

## వైసీపీ వ్యూహాలను తిప్పికొట్టిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

## రాష్ట్ర అభివృద్ధిలో ఆ చంద్రన్న,కళ్యాణదుర్గం అభివృద్ధిలో ఈ సురేంద్రన్న.

## ఎమ్మెల్యే సురేంద్ర బాబుకి అండగా కౌన్సిలర్లు.

## ఎమ్మెల్యే అభివృద్ధితో మారనున్న పట్టణ రూపు రేఖలు.

**కళ్యాణదుర్గం : డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా టీడీపీదే పై చేయిగా నిలిచింది.కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ పదవిని టీడీపీ కైవసం చేసుకుంది.మున్సిపల్ చైర్మన్ గా అధికారికంగా తలారి.గౌతమి,సోమశేఖర్ ను ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరిస్తూ ఉత్కంఠ పరిణామంలో ఎన్నికల చైర్మన్ గా గౌతమి, సోమశేఖర్ ఎంపిక అయినందుకు ప్రత్యేక ఆమెను అభినందించడం జరిగింది.ఈ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ పార్టీకి పదకొండు మంది,టీడీపీ పార్టీకి పదకొండు మంది కౌన్సిలర్ లు మద్దతు చూపడం ద్వారా రెండు పార్టీ లు సమానంగా ఉండటంతో ఎంపీ లక్ష్మి నారాయణ మరియు ఎమ్మెల్యే ఓట్లతో టీడీపీకి మొత్తం పదమూడు మంది చేతులెత్తడంతో టీడీపీ పార్టీనే గెలుపుగా నిలిచింది.అదే విధంగా ఎమ్మెల్యే కి అండగా నిలిచిన అభివృద్ధికే పట్టం కట్టిన కౌన్సిలర్ లు,ఎమ్మెల్యే వివరిస్తూ కుల రాజకీయాలు చేయడం మా సంస్కృతి కాదని,వైసీపీ పార్టీ ఎంత అడ్డగించిన మా సీఎం చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ హాయంతో ప్రజల కోసం కళ్యాణదుర్గం పట్టణం రూపు రేఖలు మారుస్తానన్నారు.పార్టీ నాయకుల మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే సురేంద్ర బాబు తోనే సాధ్య పడుతుందని,ఇప్పుడు తెలుగుదేశం అభ్యర్థి చైర్మన్ కావడంతో మున్సిపాలిటీలో అభివృద్ధికి అడ్డు లేదని,మున్సిపాలిటీకి అధికారికంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేసి నిరూపిస్తామనీ ఎమ్మెల్యే చెప్పారని.రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న వల్ల అయితే కళ్యాణదుర్గం అభివృద్ధి మా సురేంద్రన్న వల్ల సాధ్యమని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ముఖ్యమంత్రి ని పార్టీ నాయకుల కొనియాడారు .మడమ తిప్పని మాట తప్పని మనిషి సురేంద్రన్న.ముఖ్యంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు మరియు ఎంపీ లక్ష్మి నారాయణ సమక్షంలో మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తలారి.గౌతమి,సోమశేఖర్.టీడీపీ అభ్యర్థి చైర్మన్ గా గెలిచిన శుభా సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఎంపీ. అంబికా లక్ష్మి నారాయణ,కౌన్సిలర్ లతో పాటు ముందుగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే గారిని భుజాలపై ఎత్తుకుని ప్రధాన రహదారి వరకు ర్యాలీగా తీసుకువచ్చారు.అక్కడి నుంచి ప్రచార రథం పై నుంచి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు.అక్కడి నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద






తెలుగుదేశం పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు,అంబెద్కర్ సర్కిల్లోని భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు,గాంధీ కూడలిలోని జాతిపిత మహాత్మా గాంది గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు,వాల్మీకి కూడలిలోని మహర్షి వాల్మీకి కటౌట్ కు పూలమాల వేసి ప్రజావేదిక చేరుకున్నారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వగృహంలో పలువురు నాయకులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ను చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ ను పూలమాలలు,శాలవాలతో సన్మానించారు.పట్టాభిరామ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ గారు కమిటీ సభ్యులు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారిని,ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని,చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ గారిని,కౌన్సిలర్లను ప్రత్యేకంగా సన్మానించారు.

# నీటి భద్రతతోనే దేశ భవిష్యత్తు

## జిల్లాలో సమర్థవంతమైన నీటి భద్రతకు ప్రణాళికలు

## ఢిల్లీ లో 10వ ఇండియా వాటర్ ఇంపాక్ట్ సమ్మిట్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

## జిల్లా వాటర్ గవర్నెన్స్ కమిటీ, మరియు జిల్లా పిఎమ్‌యుని ఏర్పాటు చేయాలని సూచన

**డిసెంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**
నీటి భద్రతతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఇందుకు జిల్లాలో సమర్థ వంతమైన నీటి భద్రత, సంరక్షణ,నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం ఢిల్లీ లో ఐఐటి ఢిల్లీ, నీతి ఆయోగ్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఇండియా వాటర్ ఇంపాక్ట్ సమ్మిట్ లో జిల్లా రివర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఫ్రేమ్‌వర్క్ కింద జిల్లా స్థాయి నీటి నిర్వహణ పై ప్యానలిస్ట్‌గా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సదస్సులో మాటాడుతూ.. జిల్లాలో దీర్ఘకాలిక నీటి భద్రత కోసం నాలుగు పద్ధతులను వివరించారు. వర్షపు నీటిని సంరక్షించడం, నదుల ప్రవాహ నిర్వహణను మెరుగుపరచడం, భూగర్భ జలాల నీటి మట్టాన్ని పెంచడం, ప్రణాళిక బద్ధంగా జలాశయాల నీటి నిర్వహణ, సమర్థవంతమైన నదీ పరీవాహక నిర్వహణ కోసం పంటలు పర్యావరణ వ్యవస్థలకు తేమ నిలుపుదల శాతాన్ని పెంచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయిలో నీటిపారుదల, తాగునీరు, ఆరోగ్యం మరియు పర్యావరణ నిర్వహణలోని అంతరాల నిర్మూలన, వికేంద్రీకృత మురుగు నీటి శుద్ధి వ్యవస్థ, చిత్తడి నేలల పునరుద్ధరణ, చెక్-డ్యామ్‌లు, బిందు సేద్యం మరియు ఖచ్చితమైన వ్యవసాయ పద్ధతులు మరియు భూగర్భ జలాల పునరుద్ధరణ వంటి అంశాల అములు, వ్యవసాయం లో సమర్థవంతమైన నీటి వినియోగం వంటి కేంద్రీకృత మార్గాల ద్వారా పరిష్కరించ వచ్చునని వివరించారు.నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి,వ్యవసాయం, అడవులు మరియు పట్టణ స్థానిక సంస్థలలో శాఖా పరంగా బలోపేతం చేయడం, సమర్థవంతమైన వినియోగంపై నీటి నిర్వహణ ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇది సాధ్యమవ్వడానికి ఒక డిస్ట్రిక్ట్ వాటర్ గవర్నెన్స్ కమిటీని మరియు డిస్ట్రిక్ట్ పిఎమ్‌యు(ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్)ని ఏర్పాటు చేయాలని ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రతిపాదించారు. ఈ ఇంటిగ్రేటెడ్ ఫోర్ వాటర్ విధానం జిల్లాల లో సమర్థ వంతంగా అమలు ద్వారా సంపూర్ణ, సుస్థిరాభివృద్ధి ఆధారిత నీటి నిర్వహణ కు మార్గదర్శకం గా నిలుస్తుందని వివరించారు.





# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన బందోబస్తు

**గుంటూరు డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** మంగళగిరిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ కార్యక్రమం మరియు పార్టీ శ్రేణులతో సమావేశంలో పాల్గొనేందుకు నారా చంద్రబాబు నాయుడు వచ్చిన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్, స్వయంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలు, పార్టీ నాయకులు, వీఐపీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్, పార్కింగ్‌ను సమర్థంగా నిర్వహించాలని ఆయన పోలీసు అధికారులకు ఆదేశించారు. కేటాయించిన స్థలాల్లోనే వాహనాలను నిలిపి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరిని పూర్తిగా తనిఖీ చేసిన తరువాత మాత్రమే అనుమతించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమం ముగిసే వరకు అధికారులు, సిబ్బంది తమ తమ బాధ్యతాయుత స్థలాల్లోనే ఉండి భద్రత విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ,ఎ, టీ,వి రవి కుమార్, ఎల్ అండ్ ఓ, తెనాలి డీఎస్పీ జనార్దన్ రావు, ఎస్బీ డీఎస్పీ గొట్టిపాటి శ్రీనివాసులు, మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం తదితర పోలీసులు పాల్గొన్నారు.



## ప్రజా వేదికలో ఎంపీ,ఎమ్మెల్యే సమక్షంలో నూతన్ చైర్మన్ టి.గౌతమి,సోమశేఖర్ కు ఘన సన్మానం.

### మున్సిపల్ ఎన్నికలకు హాజరైన ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ.

### చైర్మన్ తో కలసి కార్యాలయం నుంచి ప్రజావేదిక వద్దకు భారీ ర్యాలీతో ఊరేగింపు.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్.: డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి). :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన తలారి గౌతమి సోమశేఖర్, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ల తో పాటు ముందుగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.. బయటకు వచ్చిన వెంటనే నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ని భుజాల పై ఎత్తుకుని ప్రధాన రహదారి వరకు ర్యాలీగా తీసుకువచ్చారు.. అక్కడి నుంచి ప్రచార రథం పై నుంచి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు..అక్కడి నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, అంబెద్కర్ సర్కిల్లోని భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు,గాంధీజీ కూడలిలోని జాతిపిత మహాత్మా గాంది గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు, వాల్మీకి కూడలిలోని మహర్షి వాల్మీకి కటౌట్ కు పూలమాల వేసి ప్రజావేదిక చేరుకున్నారు.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వగృహంలో పలువురు నాయకులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ ను పూలమాలలు, శాలవాల తో సన్మానించారు. పట్టాభిరామ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ కమిటీ సభ్యులు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ ని, కౌన్సిలర్లను ప్రత్యేకంగా సన్మానించారు.

## వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన,ఉమామహేశ్వర నాయుడు.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్. : డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి), :** కుందుర్పి మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుందుర్పి మండలం ఎంపీపీ కమలమ్మ నాగరాజు ఆహ్వానం మేరకు వారి కుమారుడు దిలీప్ వెడ్స్ జోష్ణ ల వివాహా వేడుకకు ఫాదర్ ఫెర్రర్ కళ్యాణ మండపంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్యప్ప, అపిలేపల్లి సర్పంచ్ అతావుల్లా,కుందుర్పి సర్పంచ్ రామ్మూర్తి, ఎనుములదొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్,మాజీ జడ్పీటీసీ రాజగోపాల్,తాలూకా ఐటీ వింగ్ అధ్యక్షుడు మరి స్వామి,స్టేట్ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ రాము,కరిగాన పల్లి మాజీ సర్పంచ్ తిప్పేస్వామి,సోషల్ మీడియా మండల కన్వీనర్ రాజు,పర్వతనేని మధు,ఆదిమూలం మంజు,రవిచంద్ర రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ టి.గౌతమిను ఘనంగా సన్మానించిన జనసేన నేతలు,వీరమహిళలు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పట్టణంలో మున్సిపల్ నూతన చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో,ఈరోజు కళ్యాణదుర్గం మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన తలారి గౌతమి,సోమశేఖర్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా.కళ్యాణదుర్గం జనసేన నాయకులు,వీరమహిళలు టి.గౌతమి ను కలిసి జనసేన పార్టీ తరపున శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ అభినందన కార్యక్రమంలో కళ్యాణదుర్గం జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్,గంగరాజు,జాకీర్ హుస్సేన్, రామలింగ,అనిల్,శివ,లక్ష్మణ్,వీరమహిళ కల్పన తదితరులు నూతన మున్సిపల్ చైర్మన్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కళ్యాణదుర్గం పట్టణ అభివృద్ధిలో ఎమ్మెల్యే కి మరింత సహకారం అందించాలని జనసేన పార్టీ తరపున తెలియజేయడం జరిగింది.ఈరోజు జరిగిన కళ్యాణదుర్గం మున్సిపల్ నూతన చైర్మన్ ఎన్నిక సందర్భంగా పదకొండు అనేది వైసిపి పార్టీకి అచ్చోచ్చిన నెంబర్ గా ఇక్కడ కూడా పదకొండు మంది వచ్చారు.అది కూడా పదకొండవ తారీకు పదకొండు గంటలకు కావడం విశేషమనీ ఈ సందర్భంగా జనసేన నాయకులు తెలిపారు.

## త్రాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు



**చిలమత్తూరు, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):** చిలమత్తూరు మండలం శెట్టిపల్లి పంచాయితీ పరిధిలోని కమ్మయ్యగారి పల్లిలో నూతన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. పద్మభూషణ పురస్కార గ్రహీత ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో ఈ పనులు పూర్తయ్యాయి. గ్రామానికి తాగునీటిని సమయానికి అందించేందుకు చేపట్టిన ఈ పైప్‌లైన్ ఏర్పాటు పనులు వేగంగా ముగిసినందుకు గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో గ్రామస్తులు అధికారులను, ప్రజా ప్రతినిధులను అభినందించారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి సేవలు నిరంతరం అందించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్ కుమార్, పి.లక్ష్మినారాయణ రెడ్డి, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

## రాపాక లో సీసీ డ్రైన్ నిర్మాణానికి చర్యలు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం రాపాక గ్రామంలో నియోజకవర్గ ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు సీసీ డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేసీబీ తో డ్రైన్ నిర్మాణానికి పిచ్చి మొక్కలు తొలగించారు. సీతం నాయుడు మాస్టర్ ప్రవేట్ శాల ( కొంచాడ శ్రీరాములు ఇంటి ) నుండి రాయక చెరువు వరకు నిర్మాణాన్ని చేపడుతున్నామని బలగ శంకర భాస్కర రావు, కండాపు శ్రీనివాసరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టబడి ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని విశ్వసించిన చంద్రబాబు నాయకత్వంలో ఆమదాలవలస నియోజకవర్గం లో ఎమ్మెల్యే రవికుమార్ గ్రామాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని తెలిపారు.

## సంచార వైద్యం, ప్రజలకు మనోధైర్యం


### సంచార చికిత్స కార్యక్రమంలో - మండల వైద్యాధికారిణి షేక్ రోషిణి



**దువ్వూరు, డిసెంబరు 11( ప్రజా జ్యోతి )** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సంచార చికిత్స కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ రోషిణి పేర్కొన్నారు.గురువారం మండలంలోని చిన్నసింగనపల్లె గ్రామములో 104 వాహనం ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ షేక్ రోషిణి గ్రామాని కి విచ్చేసి ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానాన్ని పరిశీలిస్తూ ఈ ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానం ద్వారా దాదాపు 14 రకాల పరీక్షలు 65 రకాల మందులను అందించడం జరుగుతుందని,ప్రభుత్వం అందించే అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమం లో పిహెచ్ఎన్ శాంతకుమారి,సిహెచ్ ఓ చొక్కం హరిచందన, ఏఎన్ చంద్రకళ,104 డీఈవో రామచంద్రారెడ్డి, ఆశాకార్యకర్తలు గ్రామస్తులు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ కడప మండల కమిటీ ఎన్నిక

### మండల అధ్యక్షులు వై.వెంకటరమణమ్మ, ప్రధాన కార్యదర్శి ఎ.చెన్నయ్య.





**బద్వేల్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్) :** యుటిఎఫ్ కడప మండల కమిటీ గురువారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో ఏకగ్రీవంగా ఎన్నికైనది. సమా వేశానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధా న కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులు ఎన్.శివశంకర్ బాబు, అధ్యక్షులు వై.వెంకట రమణమ్మ, సహాధ్యక్షులు అనుపూర్ మహబూ బ్ బాషా, ఎం.సి.సరోజ ప్రధాన కార్యదర్శి ఎ.చెన్నయ్య, ట్రెజరర్ గా ఎస్.మొహమ్మద్ అశ్వాక్ అహమ్మద్, మండల కార్యదర్శులుగా ఎస్.ముజుబూర్ రహిమాన్, ఎం.నాగరాజు, వి.రమణమ్మ, ప్రసూన, వి.లక్ష్మి నారాయణ, జిల్లా కౌన్సిలర్లుగా వి.గోపాల్ రెడ్డి, ఆర్.మాబున్ని, కె.విజయకుమారి, లక్ష్మణరావుఎం.సి.నాగన్న ఎం.సూర్య ప్రకాష్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.మధు సుధన్ లు ఎన్నికయ్యారు.

## ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన ఎస్సై క్రాంతి కుమార్.






**డిసెంబర్.11 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఎస్సై వి.క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రధాన రహదారి, బస్టాండ్ పరిసరాల్లో పాదయాత్ర చేస్తూ ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో శాంతి భద్రతల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.ఫుట్ పెట్రోలింగ్ సందర్భంగా ప్రధాన వీధిలో ట్రాఫిక్ స్థితిగతులు కూడా పరిశీలించారు. చిన్నపాటి వాహనాల నిలుపుదల, రోడ్డుమీద వ్యాపారుల ఆక్రమణలపై సూచనలు ఇచ్చారు. రాత్రి వేళల్లో కూడా గస్తీ బలపరచి గ్రామంలో నేరాలకు తావులేకుండా చర్యలు కొనసాగిస్తామని ఎస్సై స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగవంశీయుల ఐక్యతకోసం మరో ముందడుగు

- ఈ నెల 14 న ఆర్ తాళ్ళవలస లో సామూహిక వనభోజన మహోత్సవం
- నాగవంశీయులందరూ కుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొనాలి
- రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరిలో చైతన్యం నింపే దిశగా చర్యలు
- నాగవంశం కులాన్ని బీసీడి నుండి బీసీ బి జాబితాలోకి చేర్చేందుకు సమిష్టిగా కృషి చేయాలి
- బీసీబీ షెడ్యూల్ భవిష్యత్ తరాలకు సముచితమైనది
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నాగవంశ సంక్షేమ సంఘం కార్యదర్శి ముగ్గ రామారావు



**తగరపువలస , ప్రజా జ్యోతి న్యూస్ :**నాగవంశం కోసం అంకితభావంతో పనిచేయాలన్న భావనతో నాగవంశీయుల ఐక్యత కోసం మరో ముందడుగు పడిందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నాగవంశ సంక్షేమ సంఘం కార్యదర్శి ముగ్గ రామారావు అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 14 వ తేదీ ఆదివారం నాడు ఆనందపురం నుండి తగరపువలస వెళ్ళే రోడ్డు లో ఆర్ తాళ్ళవలస వద్ద లెజెండ్ లే అవుట్ వద్ద ఆంధ్రప్రదేశ్ నాగవంశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో విశాఖపట్నం నాగవంశం సంక్షేమ సంఘం పెద్దల సమన్వయంతో నిర్వహిస్తున్న సామూహిక వన సమారాధన కార్యక్రమంలో భాగంగా వనభోజన మహోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొనున్నారని ఈయన తో పాటు నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఆరు జిల్లాలకు చెందిన నాగవంశీయులందరూ పాల్గొనే ఈ కార్యక్రమంలో నాగవంశ జాతి ఉనికిని , జాతి ఔన్నత్యాన్ని ,గౌరవాన్ని ,పురుషాన్ని ఏ ఇతరులకు తగ్గకుండా నాగవంశ సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఆత్మీయ సమావేశం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఒకరికొకరు పరిచయం పెరగడమే కాకుండా నాగవంశ అభివృద్ధికి పలు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో ప్రధానంగా నాగవంశాన్ని బీసీ డి నుండి బీసీ బి జాబితాలోకి మార్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేసేలా చైతన్యం చేయడమే ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. బీసీ డి నుండి ఏ షెడ్యూల్ కు మార్పు కావాలన్నది గతించిపోయిందని ,భవిష్యత్ తరాల కోసం బీసీ బి షెడ్యూల్ సముచితమైందని పేర్కొన్నారు. నాగవంశ కుల పెద్దలు , మేధావుల సలహాలు సూచనలు మేరకు బీసీ డి నుండి బీసీ బి షెడ్యూల్ లోకి మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉందన్నారు. బీసీ బి జాబితాలోకి మారినప్పుడు మన నాగవంశానికి నిజమైన స్వాతంత్ర్యం తెచ్చిన వాళ్ళు అవుతామని హితువు పలికారు. ఈ విషయం పై విద్యార్థులు , నిరుద్యోగులు , ఉద్యోగులతో పాటు ప్రతీ గ్రామంలోనూ ,ప్రతీ పట్టణంలోనూ చర్చ జరగాలని కోరారు. పోరాట పటిమతో ముందుకు సాగుతూ వనభోజనం అనంతరం ఆత్మీయ సమావేశంలో ఈ విషయం చర్చనీయాంశమై సమావేశ వేదికపై నాంది పలకాలన్నారు. ఈ నెల 14 న జరగబోయే వనభోజన మహోత్సవానికి ప్రతీ గ్రామానికి స్వయంగా వచ్చి పిలవడం జరుగుతున్నదని ,ప్రతీ ఒక్కరిని స్వయంగా ఆహ్వానించడం సాధ్యం కాదు కాబట్టి ఆహ్వానం అందిన ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మిగతా వారందరికీ తెలియబరిచి తమ విధిగా కార్యక్రమానికి హాజరు కావాలని రామారావు పిలుపునిచ్చారు.

## నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమిస్తాం




**బద్వేల్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంత వరకు ఆ హామీల అమలుకు ఎప్పుడు అమలు చేస్తారు అని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు తెలిపారు. గురువారం నాడు కడప జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో అధికారికంగా నమోదు చేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 46,371 మంది ఉన్నారని అనధికారికంగా లక్షకు పైగా జిల్లాలో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారన్నారు. ఇలా రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటూ వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారన్నారు. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటిన ఇంత వరకు అమలు కాలేదు అన్నారు. అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఒకటి అన్నారు. చదువుకున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారు అన్నారు.అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలా వరకు ఉపశమనంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెబుతున్నారని నిరుద్యోగ భృతి సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం యువతకు భృతి 3000 ఇస్తానన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్ లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర ఉపాధ్యక్షులు పెద్దన్న సహాయ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ సెలబ్రేషన్ 2025 ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్య ప్రభ




**కాకినాడ జిల్లా డిసెంబర్ 11:(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామంలో పాస్టర్ ప్రభాకర్ రావు మందిర ఆవరణం లో మండల పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ సెలబ్రేషన్స్%-%2025 ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి గౌరవ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే సత్య ప్రభను పాస్టర్ ఫెలోషిప్ మండల ప్రెసిడెంట్ సెక్రటరీ ముఖ్యమైన వారు సాధనంగా ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా సత్య ప్రభ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు, సోదరీమణులు మరియు దైవజనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ భక్తుడైన తన భర్త వరపుల రాజా ఆలోచనలు, ఆశయాలు, సేవలను గుర్తుంచుకొని తనని కూడా ఇంత ప్రేమ అభిమానులతో ఆదరిస్తున్నందుకు దైవజన బృందావనం అంతటికీ కృతజ్ఞతలు తెలియజేసారు. తాను కూడా అందరికీ ఉపయోగపడే విధంగా పాస్టర్స్ కమిటీ వారు నా దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో కమిటీ%ట% హాల్ కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా వివరించారు.క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా జరుపుకునే మహత్తర పండుగ అని అందరూ క్రిస్మస్ ఆనందంగా జరుపుకోవాలని పేర్కొంటూ ఈ క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్. బిషప్ జాన్ మాషా, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ జి. సుందరరావు, సెక్రటరీ పాస్టర్ పులి సాల్మన్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ పి వైస్ మన్, ట్రెజరర్ ఏబిసిడి ప్రసాద్, కాకినాడ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ క్యాబినెట్ బృందం, బిషప్. ఇమ్మానుయేల్ మసా, పాస్టర్ వల్లూరి రత్నం, పాస్టర్ జాన్ సామ్యూల్, పాస్టర్ డి. రాజబాబు, పాస్టర్ వి. కృపావరం, పాస్టర్ రాజాల షాలెం, మరియు స్టీరింగ్ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల పాస్టర్లు గ్రామ పెద్దలు, మరియు ముఖ్య నాయకులు, యాళ్ల జగదీష్. గొంతిన సురేష్, వెలుగుల నాని, మరియు విశ్వాసులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



# పేదవర్గాలకు సీఎం సహాయనిధి భరోసా:ఎమ్మెల్యే వసంత

**మైలవరం /జి.కొండూరు:( డిసెంబర్ 11, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో తాజాగా 50 మందికి రూ.34,51,664లు ఆర్థికసాయం తాజాగా మంజూరు అయినా చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ..ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 1406 మందికి రూ.11,42,43,692లు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు అయినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.అలాగే వీటిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సంబంధించి 1154 మందికి రూ.7,15,98,643లు కాగా మరో 252 మందికి రూ.4,26,45,049లు ఎల్.ఓ.సిల రూపంలో మంజూరు అయినట్లు స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు.అలాగే రెడ్డిగూడెం మండలంలోని 9 మందికి రూ.6,34,726లు, మైలవరం మండలంలోని 6 గురికి రూ.1,90,321లు, జి.కొండూరు మండలంలోని 10 మందికి రూ.3,46,173లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 11 మందికి రూ.4,75, 675లు, విజయవాడ రూరల్ మండలంలోని ముగ్గురికి రూ.1,04,769లు మొత్తం 39 మందికి రూ.17,51,664లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.ఇవికాక మరో 11 మందికి రూ.17 లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు ఎమ్మెల్యే వసంత సూచించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడోత్సవాల ప్రారంభం

**బాపట్ల డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన కె.వి.ఆర్.కె.వి.ఆర్, ఎం.కె.ఆర్ డిగ్రీ, జూనియర్ కళాశాలల క్రీడా వార్షికోత్సవాలు సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమానిలో ముఖ్యఅతిథిగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు అనంతరం ఏర్పాటుచేసిన క్రీడా పోటీలను ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, శారీరక దృఢత్వం పెంచుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సాంకేతిక అభివృద్ధి ఎంత వేగంగా సాగుతున్నా, క్రీడలు యువతను లోకజ్ఞానం వైపు నడిపిస్తాయని అన్నారు. తరువాత వివిధ విభాగాల్లో నిర్వహించిన అథ్లెటిక్స్, రన్నింగ్, జంపింగ్, త్రో బాల్, వాలీబాల్, కబడ్డీ వంటి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా బహుమతులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ ఇంకా మెరుగైన లక్ష్యాల కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు, నిర్వాహకులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూర్తి ఉత్సాహంతో జరిగిన ఈ క్రీడా వార్షికోత్సవాలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.



# ప్రొద్దుటూరు ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి!



**డిసెంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరులో శనివారం ఆదివారం రెండు రోజులపాటు తాగునీటి సరఫరాట్లు అంతరాయం ఉంటుందని స్థానిక మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి గురువారం తెలిపారు ప్రజలు ఈ మేరకు ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు జమ్మలమడుగు రోడ్డు విస్తరణ పనులు మెయిన్ పైప్ లైన్ మరమ్మతులు, రామేశ్వరం హెడ్ వాటర్ వర్క్స్ ట్రీట్మెంట్ ప్లాంట్ క్లీనింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు.

## రామాపురం తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రామాపురం, డిసెంబర్ 11 ప్రజా జ్యోతి :** రామాపురం మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితో పి జి ఆర్ ఎస్ రి సర్వే తదితర అంశాలపై సమీక్షించి కార్యాలయం సిబ్బందికి తగు సూచనలు చేశారు.అనంతరం రాయచోటి డివిజన్లోని 08 మండలాలకు సంబంధించిన 41 వెబ్ ల్యాండ్ మార్పుల దస్త్రాలపై చర్యలు తీసుకునేందుకు స్వయంగా క్షేత్ర క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత మండల తాసిల్దారులతో చర్చించి సదరు దస్త్రాలపై చర్యలు తీసుకున్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డీవో చంద్రమోహన్




**బద్వేల్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్) :** గురువారం నాడు రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారి అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, గోపవరం తహశీల్దార్ త్రిభువన్ రెడ్డి మరియు ఆర్టీసీ ఉన్నతాధికారులతో పాటు తదితర అధికారులతో ఆర్టీసీ సమస్యలతో పాటు ,పట్టణ సమస్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్టీసి బస్టాండ్, ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ , ఆర్టీసీ గ్యారేజ్ లలో వర్షపు నీరు నిలవడం , డిపో మేనేజర్ నివాస సముదాయం ఖాళీగా ఉండటంవలన అక్కడ అపరిశుభ్ర వాతావరణం ఏర్పడటంతో అక్కడ నివాస ప్రాంత వాసులకు తీవ్ర అసౌకర్యం జరుగుతుందని పై సమస్య లకు పరిష్కారం చూపడంతో పాటు మురుగు నీరు వర్షపు నీరు వెళ్ళేలాచర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ప్రయాణికులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, రక్షణ, ట్రాఫిక్ నిర్వహణ మరియు సౌకర్యాల మెరుగుదలపై అంశాలపై చర్చించి తక్షణ పరిష్కారంచూపాలని నిర్ణయం తీసుకున్నారు. సమీక్ష సమావేశం అనంతరం ఆర్టీసీడిపో మరియు బస్ స్టాండ్ లను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్, డిపిటీవో గోపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస శర్మ , బద్వేల్ టౌన్ ప్లానింగ్ అధికారి చంద్ర మోహన్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోతురాజు ,బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్, , టిపిబిఓ నరసయ్య తో పాటు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**బాపట్ల డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ పరిశుభ్రత, సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బస్టాండ్ లో ఆయన సాధారణ ప్రయాణికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయాణికుల విశ్రాంతి కోసం అవసరమైన సదుపాయాలు సరైన విధంగా లేవన్న విషయం వెల్లడవడంతో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. పాత బస్సు స్టాప్ వద్ద ప్రయాణికులు ఎక్కువగా ఉండటం, అక్కడ కూడా అవసరమైన సౌకర్యాలు లేకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సౌకర్యాలున్న ప్రధాన బస్టాండ్‌ను ప్రయాణికులు వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు..బస్టాండ్‌లో ఉన్న ఏడు ప్లాట్‌ఫామ్‌లు, ప్రతిరోజు నడిచే 100కి పైగా బస్సుల రాకపోకలను ఆయన సమీక్షించారు. మరుగుదొడ్ల పరిశుభ్రత స్థాయి అసంతృప్తికరంగా ఉండటంతో వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలని ఆదేశించారు. ప్రయాణికులకు శుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా తక్షణమే ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా పార్కింగ్ స్థలం, వాణిజ్య సముదాయం, అద్దె వసూళ్లు, డ్రైవర్లు %-% సిబ్బంది విశ్రాంతి గదులు, డిపో మేనేజర్ కార్యాలయం వంటి విభాగాలను వివరంగా పరిశీలించారు. బస్సుల సమయపాలన, సేవలపై ప్రయాణికుల అభిప్రాయాలు కూడా సేకరించారు. బస్టాండ్ పూర్తిస్థాయి ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, ప్రయాణికులు వేచి ఉండటానికి కుర్చీలు, పరిశుభ్ర వాతావరణం, నీటి సౌకర్యం వంటి మౌలిక అంశాలను అత్యవసరంగా మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ సమయంలో ఆర్డీవో పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## కడప నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే మాధవి



**డిసెంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరం 4వ డివిజన్ ఆర్కే నగర్ లోని శాంతి నగర్లో 41.30 లక్షల సి. సి రోడ్డు నిర్మాణం, 4.2 లక్షలతో కొత్త బోర్ వెల్, 4 లక్షలతో డ్రైనేజీ కల్వర్టు ల నిర్మాణం కోసం నేడు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కడప నగరాన్ని క్రమంగా అభివృద్ధి పరుస్తూ వెళుతున్నాం. నగరంలో అన్ని ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎఫ్ సి ఓ ఎఫ్ చైర్మన్, 4 వ డివిజన్ ఇంచార్జి యాటగిరి రాంప్రసాద్, టిడిపి నేతలు చల్లా రాజా, ఆవుల వెంకటేష్, పసుపులేటి వినోద్, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్



**రాయచోటి డిసెంబర్ 11 ప్రజా జ్యోతి :** విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారిని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ నిమ్మన పల్లి పవన్ కుమార్ గారు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ జనసేన నాయకులు నక్క గోపికృష్ణ గారు మరియు మదనపల్లి జనసేన నాయకురాలు జయభావ్య గారు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన అర్బన్ ఎస్ఐ జయరాములు



**బద్వేల్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్) :** గురువారం నాడు స్థానిక పట్టణంలో పలు ప్రధాన రహదారులలో అర్బన్ ఎస్ఐ 2 జయ రాములు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు, పలు వాహనాలను తనిఖీ చేసి రికార్డులు లేని వాటికి జరిమాన విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జయ రాములు మాట్లాడుతూ ప్రతి వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన నెంబర్ ప్లేట్లు, వాహనాల రికార్డును ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ ఉండాలన్నారు. వాహన దారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలన్నారు. మద్యం సేవించి గాని మొబైల్ మాట్లాడుతూ గాని డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాలు, కాలనీలలో 'మహిళా భద్రత' పై స్పెషల్ డ్రైవ్





**డిసెంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కాలనీలు, గ్రామాలను గురువారం పోలీస్ అధికారులు సందర్శించి 'మహిళా భద్రత'పై స్పెషల్ డ్రైవ్ మాసం లో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళల భద్రత, మహిళల రక్షణ కు బి.ఎన్.ఎస్ లో ఉన్న చట్టాలను, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, మరియు ఆన్‌లైన్ భద్రత విషయాలపై వారికి విస్తృతమైన అవగాహన కల్పించారు. మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించటం, అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు:

డయల్ 100/112 (అత్యవసర సహాయం)
చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ)
గృహ హింస 181
మహిళ వేధింపులు 1091
సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930.

## మహిళల రక్షణే ధ్యేయం





**డిసెంబర్.11 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి మండల స్థానిక పోలీస్ స్టేషన్ నందు మహిళ సంరక్షణ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి,మన మండలంలో గల అన్ని పాఠశాలలను విజిట్ చేసి, విద్యార్థి విద్యార్థులకు పోక్స్ , సైబర్ నేరాలు, శక్తి యాప్, మత్తు పదార్థాలు, చట్టాలపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ఏటువంటి అసంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రత కోసం ఈ కార్యక్రమాల్లో సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, మహిళా భద్రతా చట్టాలు (పోక్సో ) మరియు శక్తి యాప్ వాడకంపై అవగాహన కల్పిస్తారు, దీని ద్వారా ప్రజలకు చట్టపరమైన రక్షణ, ఎస్ ఓఎస్ హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.క్రాంతికుమార్ అలాగే గ్రామ మహిళా సంరక్షణా కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# పల్లెలలో కనిపించని.. స్త్రీ శక్తి పథకం

### ప్రొద్దుటూరు వయా దువ్వూరు,దాసరిపల్లె కు ఆర్టీసీ బస్సు వేపించండి అంటూ స్థానిక ఎమ్మెల్యేను కోరుతున్న అటూ గ్రామాల మహిళలు

**దువ్వూరు, డిసెంబరు 11 ( ప్రజా జ్యోతి )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి స్త్రీ శక్తి పథకం ఆర్టీసీ బస్సులలో మహిళల ఉచిత ప్రయాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కానీ దువ్వూరు మండల పరిధిలోని దాసరి పల్లె, నీలాపురం, మూడిండ్లపల్లె, రామ్ సాయి నగర్ గ్రామాల మహిళలు తమ గ్రామాలకు అసలు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని నిత్యం ప్రతిరోజు ఆసుపత్రులకు మరియు వ్యక్తిగత అవసరాల నిమిత్తం నిత్యం వందలాది మంది ప్రొద్దుటూరుకు వెళ్లి వస్తుంటారు అని కానీ తాము బస్సు ఉచిత బస్సులలో ప్రయాణించుటకు అసలు బస్సు సౌకర్యమే లేదని ప్రమాదమని తెలిసినా కూడా ఆటోలలో ప్రయాణించవలసి వస్తుందని వాపోయారు. కావున మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తమకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. కనీసం ఉదయం 9 గంటలకు మరియు సాయంత్రం ఐదు గంటలకు రెండు సింగల్స్ అయినా వేస్తే ఉపయోగకరంగా ఉంటుందని కోరుకుంటున్నారు.




# గిరిజన G.T.W.A. పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





### పాఠశాలకు వాచ్మెన్‌ను నియమించాలి
### ఏఎన్ఎం ను నియమించాలని కోరారు
### బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
### ఎలాంటివి పునరావతం కాకుండా చర్యలు చేపడతాం
### విద్యార్థుల పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఎంతో అవసరం

**డిసెంబర్..11(ప్రజాజ్యోతి పోలవరం (ప్రతినిధి) :** ఏలూరు జి ల్లా జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం గిరిజన పాఠశాలను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల వసతి సౌకర్యాలు, భద్రతా చర్యలు మరియు బోధన నాణ్యతపై విస్తృతంగా పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, రోజువారీ జీవనం, టీచర్ల ప్రవర్తన వంటి అంశాలపై ఆమె వ్యక్తిగతంగా విచారించారు. విద్యార్థుల సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్ గదులు, తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్ వంటి ప్రాంతాలను పరిశీలించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. పాఠ్యపుస్తకాల అందుబాటు, చదువుల ఒత్తిడి, ఆహార నాణ్యత, ఆరోగ్య సేవలు, అంశాలపై విద్యార్థులు చెప్పిన విషయాలను ఆమె శ్రద్ధగా వినిపించి నమోదు చేశారు. టీచర్ల ప్రవర్తనపై విచారణకొంతమంది విద్యార్థులు టీచింగ్ సిబ్బందితో తమకు ఉన్న సమస్యలను వెల్లడించిన నేపథ్యంలో, ఆమె ఆయా టీచర్లను పిలిపించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు టీచర్లకు షావుకాజి నోటీసులు ఇచ్చామని ఆమె తెలియజేశారు. ఐటిడిఏ పిఓ పర్యవేక్షణలో కూర్చొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులపై అనుచిత ప్రవర్తన ఉందా పర్యవేక్షణలో లోపాలేమైనా ఉన్నాయా విద్యార్థుల భావోద్వేగ వికాసానికి సరైన మార్గదర్శనం అందుతోందా అన్న అంశాలపై ఆమె స్పష్టమైన సమాధానాలు కోరారు. సిబ్బంది నుంచి పొందిన వివరణలను నిష్పక్షపాతంగా నమోదు చేసి పై స్థాయికి పంపే విధంగా చర్యలు ప్రారంభించారు. 10వ తరగతి విద్యార్థిని గర్భధారణ ఘటనపై సమగ్ర విచారణపాఠశాలలో వెలుగులోకి వచ్చిన 10వ తరగతి విద్యార్థిని గర్భధారణ ఘటనను అత్యంత సున్నితంగా, చట్టపరమైన మార్గాల్లో పరిశీలించారు. ఆ విద్యార్థిని భద్రత, ఆరోగ్యం, కౌన్సెలింగ్ చర్యలుఘటనకు దారి తీసిన పరిస్థితులుపాఠశాలలో పర్యవేక్షణ వ్యవస్థలో ఎలాంటి లోపాలు ఉన్నాయో ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం కొన్ని సమస్యలు ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గంగారత్నం, వార్డెన్ జోగాయమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నిర్వహించే ప్రజాదర్బార్ ను సద్వినియోగం చేసుకోవాలి

### కిర్లంపూడి ఎంపీపీ తోట రవి

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి**
నేడు మండల కేంద్రమైన కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన



మాట్లాడుతూ మధ్యాహ్నం రెండు గంటలకు స్వయంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యల మీద వినతులు స్వీకరిస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com